11-3-52

300297

THE ANDHRA PATRIKA - MADRAS.

ఆంధ్రగ్రంథమాల పుస్తకములు

శ్రీ భగవద్గీత—కా. నాగేశ్వరరావుగారు 4—0—0
ఆంధ్ర వాఙ్మయ చరిత్ర—కా. నాగేశ్వరరావుగారు 2—0—0
తెలుగు వెలుగులు—జె. ప్రభాకరశాస్త్రిగారు 2—0—0
భగవద్గీత (సంస్కృతము)—జె. రామారావుగారి వ్యాఖ్యా సముతో 1-కి పుటమాత్రమే ఉన్నది. సంపుటము 1-కి 1—8—0
అరియరాము భూపాలుడు—టి. శంకరంగారు 1—0—0
(భీష్ముడు నాటకము)—పా. పిచ్చిరెడ్డిగారు (Old copy) 1—0—0

ఆంధ్రపత్రిక 4

కృష్ణదేవరాయ విజయము 0—8—0
నిరుపమ భారతీయులు—మ. వెంకటేశ్వరుగారు 0—8—0
పాలిటిక్స్ ఆఫ్ రాయలు—(ప్ర) శేషాద్రి శర్మగారు 0—4—0
మానవ స్వభావములు—గోపాలస్వామి నాయిడు 0—4—0
మహాభారతము (ఉద్యోగపర్వం) 1—0—0
వాల్టరింగు, బోర్డేజ్ ప్రత్యేకము.
(పైన్లో పాత్రలుగా వుండవలసినవో వగైరా పైన్లోస్టేజీలు తెలుపవలయును.)
నూనె జరు, ఆంధ్ర గ్రంథ నూల.
7, తంబుచెట్టి వీధి — జి. టి. మదరాసు.

Regd. No. M, 1118 సంపుటం 38. సంచిక 335 FOUNDER : DESODHARAKA K. NAGESWARA RAO మంగళవారం 11-3-1952 వెల 1 అణా. హోలీ 0-1-2.

క్షామనివారణ కార్యక్రమం త్వరలో ప్రారంభమౌతుందనిమున్షీ

మద్రాసు ముఖ్యమంత్రి కుమారస్వామిరాజాగారు మొన్న శనివారంనాడు మద్రాసు గవర్నరు భావనగర్ మహారాజాకు బిడ్డోలు బిరుదు చేసిన సన్నివేశము. చిత్రములో కుడివైపు ఉన్నవారు కేంద్ర ఆహారమంత్రి శ్రీ కె. యం. మున్షీ.

భూమిసేవద్వారా స్వయంసహాయానికి ఉపక్రమించాలని గ్రామీణులకు సలహా

శాశ్వత ప్రయోజనంగల పనులకే ప్రాధాన్యం: కడప, చిత్తూర్ జిల్లాల్లో పర్యటనముగింపు

[ఆంధ్రపత్రిక ప్రత్యేక విలేఖరి]

రేణిగుంట, మార్చి 10: "గ్రామస్థులు స్వయంగా భూమిసేవలు నిర్మించుకొని, ప్రభుత్వంతో సహకరిస్తూ, తద్వారా క్షామపరిస్థితుల నివారణకు కృషిచేయాలి. ఈ సహకారవ్యవస్థానికి, ధనికులైనవారు యథాశక్తి తోడ్పడడం అవసరం. బీదసాదల పోషణ బాధ్యతను ప్రభుత్వమే వహిస్తుందిగాని, కలిమిగలవారు కనీసం ఒక్కరోజు కూలీనైనా, క్షామ నివారణ పనులకు ఉచితంగా సహాయం చేయాలి"అని కేంద్రప్రభుత్వ ఆహారశాఖామంత్రి కె. యం. మున్షీగారు, నిన్న చిత్తూరు జిల్లా గ్రామాల పర్యటన సందర్భంలో ప్రజలకు సలహా ఇచ్చారు.

ప్రస్తుతమేర్పడిన యీ విపత్తిని తొలగించుటకు ప్రభుత్వం శాయశక్తులా సహాయపడుతుంది, క్షామ నివారణకు యేయే పనులు నుంజూరైనా, అది వారంరోజుల్లో ప్రారంభమౌతాయని మున్షీగారు హామీ యిచ్చారు.

రాయలసీమ క్షామపరిస్థితుల ప్రత్యక్షంగా చూచి అవగాహన చేసుకోవాలనే సంకల్పంతో, కేంద్రప్రభుత్వ ఆహారశాఖా మంత్రిగారు ఢిల్లీనుండి బయలుదేరి మద్రాసు మీదుగా మొన్నశాంతి బస్సులో యిక్కడికి వచ్చారు. వారు ఆహారశాఖామంత్రి జె. కుల్. ఎ. పి. రోడ్ విక్టోరియా, రెవన్యూమంత్రి హెచ్. సీతారామరెడ్డి ప్రభృతులు, మున్షీగారి వెంట యీ పర్యటనలో పాల్గొంటున్నారు.

నిన్న ఉదయం 5 రేణిగుంటనుంచి మున్షీ ప్రభృతులు కారులో బయలుదేరి చంద్రగిరితాలూకా కారకంబాడి గ్రామం వెళ్లారు. ఇది రేణిగుంటకు 2 పైళ్ళదూరంలో ఉన్నది. క్షామపీడిత రాయలసీమ పర్యటనలో మంత్రిగారు చూచిన మొట్టమొదటి గ్రామం యిదే. ఈ ప్రాంతంలో నివసిస్తున్న గ్రామస్థులలో దాదాపు 12 వేలమంది, జీవనోపాధి నిమిత్తం యితర ప్రాంతాలకు వలస వెళ్లారు. పోగా మిగిలినవారు సుమారు 2 వేలమంది. ఈ గ్రామంలో మంచినీటి బావులు రెండు మాత్రం ఉన్నాయి. ఉండటానికి 50 బావులున్నా, మంచి నీటికి మాత్రం జిల్లా బోర్డుకు చెందిన యీ రెండు బావులమీదనే గ్రామస్థులు ఆధారపడి బ్రతుకుతున్నారు. మరమ్మత్తులు లేనందున ఇవైనా తగినంత నీరు సరఫరా చేయలేకుండ ఉన్నాయి.

కేంద్ర ఆహారమంత్రి అడిగి తెలుసుకొన్న సమాచారమునుబట్టి, యిక్కడి బావులను పూడికతీసి లోతుగా త్రవ్వించడంగాని, ఉన్న బావులను సరియైన

2 వ పేజీ చూడుడు

హైద్రాబాద్ అసెంబ్లీ కాంగ్రెసు పార్టీ

19 న సమావేశం ఏర్పాటు

సికింద్రాబాదు, మార్చి 10: హైదరాబాదు శాసనసభ కాంగ్రెసుపార్టీ నాయకులు రామకృష్ణరావు గారు 19 వ తేదీనాడు పార్టీ సమావేశం జరుపుటకు ఏర్పాటు చేశారు.

పార్టీ కార్యనిర్వాహక వర్గపు ఎన్నికా, శాసనసభలో చర్చింపదగిన కార్యక్రమనిర్ణయమూ ఈ సమావేశంలో జరుగు తాయని తెలుస్తున్నది.

'ఆంధ్రరాష్ట్రానికి వ్యతిరేకంగా నేనెన్నడూ మాట్లాడలేదు'

విజయవాడలో కొత్త గవర్నరు ప్రకటన

విజయవాడ, మార్చి 10: మద్రాస్ గవర్నర్ పదవి వహించబోతున్న శ్రీ ప్రకాశ్ గారు, తాము ఆంధ్ర రాష్ట్రానికి వ్యతిరేకంగా ఎన్నడూ పలకలేదనీ, తాము వ్యతిరేకులన్న ఆరోపణ చిత్రమైనట్టిదనీ నేడిక్కడ మా విలేఖరితో మాట్లాడుతూ అన్నారు.

శ్రీ ప్రకాశ్ గారిల్లా అన్నారు: దేశంలో అత్యున్నత అధికారులు ఆంధ్రరాష్ట్రం ఏర్పాటు చేస్తామని ఎన్నడో వాగ్దానం చేశారు. విభజన పూర్తి కావలసి మాత్రమే వుంది. కనుక ఆంధ్ర మిత్రులు ఓపిక పట్టాలి.

"మేము భాషా ధారక, స్వతంత్ర రాష్ట్రాల సంప్రదాయంలో పెరిగి వచ్చాము. కాని ఇప్పుడు స్థితి గతులు మారాయి. వాటి కనుగుణంగా మనం కూడా నడుచుకోవాలి. అననుకూల స్థితి గతులలో దేనికోసమూ ఒత్తిడి చేయరాదు. అనతికాలంలోనే అంతా శుభంగా వుంటుందని నాఅభిప్రాయం.

'ఆహారం' దేశభద్రత వంటి ఎన్నో సమస్యలు మనలను ఎదుర్కొంటున్నప్పుడు ముఖ్యంగా, యావద్దేశ స్థితిని గమనించడము, ఓర్పువహించడము అత్యవసరం. ఇతర సమస్యలను నెమ్మదిగా పరిష్కరించుకోవచ్చు.

శ్రీ ప్రకాశ్ గారు గ్రాండ్ ట్రంక్ ఎక్స్‌ప్రెస్‌లో మద్రాసువస్తున్నారు. ఇక్కడి స్టేషన్లో వారికి గుంటూరు వెంకట సుబ్బారావు, సి. హనుమంతరావు, అయ్యంకి వెంకట రమణయ్య, ఆంధ్ర దివ్యజ్ఞాన సమాజ ఫెడరేషన్‌కు చెందిన కె. గోపాల కృష్ణగార్లు దండలు వేశారు. మల్లెల శ్రీ రామమూర్తి ఆంధ్ర మహాసభకు చెందిన నూరిశాస్త్రి జిల్లా ట్రాన్‌స్పోర్టు సూపరింటెండెంటు కొలిశెట్టి, ట్రాన్‌స్పోర్టు సూపరింటెండెంటు మేనన్, విజయవాడ డిప్యూటీ పోలీసు సూపరింటెండెంటు ఎం. ఇ. రెడ్డి, రైల్వే పోలీసు డివై. ఎస్. పి. సుబ్బారావుగార్లు కూడా వారికి స్వాగతి మిచ్చారు. రైల్వే పోలీసువారు గౌరవవందనం చేశారు.

అయ్యదేవర కాళేశ్వర రావుగారు కొత్త గవర్నరుగారికి స్వాతిగం తెలుపుతూ ఒక ఉత్తరం పంపారు. అందులో, శ్రీ ప్రకాశ్ గారు పరిపాలనా ప్రమాణాలు పెంపొందించగలరనీ, ప్రభుత్వం సమంజసంగా, సమర్థతతో జరిగేటట్లు చూడగలరనీ ఆశ వెలిబుచ్చారు.

శ్రీ ప్రకాశ్ గారు కాళేశ్వర రావుగారి ఆరోగ్యం ఎట్లా వున్నదని అడిగి తెలుసుకొన్నారు.

తిరువాత పత్రికా విలేఖరులతో ప్రసంగిస్తూ, ఆదర పూర్వకమైన ఈ స్వాగతాన్నివినికి కృతజ్ఞత తెలిపారు. తాము ఇదివరలో కాంగ్రెసు ప్రాథమిక హక్కుల సంఘ సమావేశకర్తగా మచిలీపట్నం వచ్చారనీ, అప్పుడే ఆంధ్రులు అదరం పొందారనీ అన్నారు. తాము వహించవలసివచ్చిన ఉన్నతపదవికి అర్హంగా వ్యవహరించాలనీ, మద్రాసు నెదుర్కొంటున్న సమస్యల

(2 వ పేజీ చూడుడు)

కేరళలో కాంగ్రెస్ మంత్రివర్గ నిర్మాణానికి అధిష్ఠానవర్గ ఆదేశం

వివిధ రాష్ట్రాల పరిస్థితుల పరిశీలన

న్యూఢిల్లీ, మార్చి 9: కాంగ్రెసు అధ్యక్షుడు జవహర్‌లాల్ నెహ్రూ నివాసంలో, కాంగ్రెసు అధిష్ఠానవర్గం ఈవేళ వివిధరాష్ట్రాల కాంగ్రెసు నాయకులతోను, మంత్రివర్గాల నిర్మాణం గురించిన్నీ అసెంబ్లీ కాంగ్రెసు పార్టీల నాయకుల ఎన్నికవిషయం గురించిన్నీ సంప్రతింపులుజరిపింది.

ఈ సమావేశానికి పండిట్ నెహ్రూతోపాటు, మౌలానా అబుల్‌కలాం ఆజాద్, మొరార్జీ దేశాయి, కాంగ్రెసు కార్యదర్శులు లాల్ బహదూర్ శాస్త్రి, యు. ఎన్. మల్లయ్యగారలు కూడా హాజరైనారు. తిరువాన్కూర్ కొచ్చిన్, మద్రాసు, బీహారు, వింధ్యప్రదేశ్, అజ్మీర్, మొత్తం ఆయిరు రాష్ట్రాల కాంగ్రెసు ప్రతినిధులతో కాంగ్రెసు అధిష్ఠానవర్గం ఈ వేళ మంతనాలు జరిపింది.

వింధ్యప్రదేశ్ మంత్రుల జాబితాను తిరువాన్కూర్ కొచ్చిన్ మంత్రుల జాబితాను ఆమోదించి ఈ రెండు రాష్ట్రాలలో అధికార స్వీకారం కూడా త్వరలో జరిగిపోవటం మంచిదని కాంగ్రెసు అధిష్ఠానవర్గం సూచించింది.

పండిట్ నెహ్రూను కలుసుకున్న తిన్వాతి తిరువాన్కూర్ కొచ్చిన్ అసెంబ్లీ కాంగ్రెసుపార్టీ నాయకుడు జాన్ పత్రికా విలేఖరులతో ప్రసంగిస్తు, తిరువాన్కూర్ కొచ్చిన్‌లో కాంగ్రెసు మంత్రివర్గాన్ని త్వరలో నిర్మించవలసిందని అధిష్ఠానవర్గం ఆదేశించిందనీ, ఎవరెవరు మంత్రులుగా వుండాలో అనే విషయంలో గూడా తాత్కాలికంగా కొన్ని నిర్ణయాలు జరిగాయనీ తాను తన సహచరులు స్వరాష్ట్రానికి తిరిగివెళ్లిన వెంటనే నిశ్చయమైన మంత్రులజాబితా ఒకటి తయారు చేయబడుతుందనీ వెల్లడించారు.

"త్రివేంద్రంకు మేము తిరిగివెళ్ళిన కొద్దిరోజుల్లోనే కొత్త మంత్రివర్గం అధికార స్వీకారం చేస్తుంది. నూతన మంత్రివర్గంలో ప్రధాన మంత్రిగారు కలుపుకొని అంతా మొత్తం 6 గురు మంత్రులుంటారు.

స్వతంత్ర సభ్యులలో అధికసంఖ్యాకులు కాంగ్రెసు మంత్రివర్గాన్ని బలపరచగలరని ఆశిస్తున్నాం. పోతే యిక సోషలిస్టులు వున్నారంటే, కాంగ్రెసు మంత్రివర్గాన్ని వీరు బలపరచినా బలపరచకపోయినా, కూలదోయడానికి మాత్రం ప్రయత్నించరని మాకు గట్టి నమ్మకం వుంది. శాసనసభలో వున్న మొత్తం 109 మంది సభ్యులలోను 45 మందిదాకా కాంగ్రెసు పార్టీవారే ఉన్నారు. కాబట్టి కాంగ్రెసు ప్రభుత్వంయొక్క స్థిరత్వాన్ని గురించిన భయం గానీ లేదు.

పోతే తమిళవాడు కాంగ్రెసు కమిటీతో తమను అనుబంధించాలని తిరువాన్కూర్ తమిళవాడు కాంగ్రెసు కమిటీచేస్తున్న ఆందోళన విషయంలో ఇంకా ఎట్టి నిర్ణయంగాని జరగలేదు. ఇంతకుముందు మాకు వారికీ వేరే అభిప్రాయభేదం ఏమీలేదు. కాబట్టి పార్టీసభ్యులు కొందరు ప్రభుత్వ కాంగ్రెసు మంత్రివర్గాన్ని బలపరచగలరని తోస్తుంది.

మేము నిర్మించబోయే మంత్రివర్గం నూటికి నూరుపాళ్లు కాంగ్రెసు మంత్రివర్గం అయివుంటుంది. సమయములనుగాని పార్లమెంటరీ కార్యదర్శులనుగాని నియమించాలనే ఉద్దేశ్యం ప్రస్తుతం లేదు.

పార్టీ మార్చి 24 వ తేదీనో 25 తేదీనో సమావేశం అవుతుంది. కాంగ్రెసు అధిష్ఠానవర్గం ఈ వేళ జరిపిన సంప్రతింపులలో సంస్థానాల శాఖ మంత్రి గోపాలస్వామి అయ్యంగారు కూడా కొంతసేపు పాల్గొన్నారు.

మదరాసు కాంగ్రెసుపార్టీ శాం

(2-వ పేజీ చూడుడు)

'ధరల తగ్గుదల పరిస్థితిని ప్రభుత్వం వెయ్యికళ్లతో కనిపెట్టే వున్నది'

ఆందోళనకు ఏమాత్రం అగత్యం లేదని మెహతాబ్ ప్రకటన

నాగపూర్, మార్చి 9: భారత ప్రభుత్వవాణిజ్య పారిశ్రామిక శాఖామంత్రి శ్రీ హారి కిషన్ మెహతాబ్ ఈ వేళ ఇక్కడ గోవిందరాం నవ్కారియా వాణిజ్యకళాశాల నూతన భవనానికి ప్రారంభోత్సవం చేస్తూ. ఇటీవల ధరలలో వచ్చినతగ్గుదల గురించి ఆందోళన చెందవలసిన అవసరం ఎంతమాత్రం లేదనీ ప్రభుత్వం ఎప్పటికప్పుడు స్థితిగతులను జాగ్రత్తగా కనిపెడుతూ అవసరమైన చర్యలను అవలంబించగలదనీ హామీ ఇచ్చారు.

ఇదివరదాకా పెరిగి పెరిగి ఆకాశాన్ని అంటిన ధరలు ఆ ఎత్తునుంచి ఇప్పుడు మళ్ళీ పడిపోతున్నాయంటే అందులో ఆశ్చర్యం ఏమీలేదు. విదేశాలు కీలకవస్తువుల కొనుగోలును తగ్గించటంవల్ల, స్వదేశంలో ద్రవ్యోల్బణ నివారణకు ప్రభుత్వం తీవ్రమైన చర్యలు తీసుకోటంవల్ల, ఈ పరిణామం సంభవించింది. అంతేగాని ఇంతమాత్రంతో దేశానికేదో కీడు తూడిందని భయపడటం కేవలం అనవసరం. ధరలు మరీ తగ్గిపోకుండా సమస్థాయిలో నిలబెట్టు చేయడానికి ప్రభుత్వం సర్వవిధాలా ప్రయత్నిస్తుంది. కాని ముందు ఏమి చేయబోయేదీ ఇప్పుడే చెప్పటం కష్టం. ఎప్పటికేది ప్రస్తుతం అయితే అప్పటికది చేయవలసి వుంటుంది.

కొలది వారాల్లోనే స్థితిగతులు కుదటపడి కర్తవ్యంఏమిటో ఇదమిత్థంగా తేల్చుకోటానికి వీలు అవుతుందని ఆశిస్తున్నాము. ఏమైనా ఈ ధరల తగ్గుదలవల్ల అనేకమంది వ్యాపారస్థులు సర్వనాశనమై పోతారనే దినిస్సందేహయం. కాని ప్రస్తుత స్థితిగతులలో ఇది అనివార్యం." ఈ నవ్కారియా వాణిజ్య కళాశాల నూతనభవన ప్రారంభోత్సవానికి మధ్యప్రదేశ్ గవర్నరు మంగళదాస్ పక్వాసాగారు అధ్యక్షత వహించారు.

హరికృష్ణ మెహతాబ్‌గారు ఉపన్యసించడానికి ముందు పక్వాసాగారు ప్రసంగిస్తూ, వాణిజ్య వణిక్వర్గానికీ ప్రజలకూ మధ్య సన్నిహిత సంబంధం ఏర్పడాలనీ, అప్పుడే దేశశ్రేయస్సు సాధ్యం అవుతుందనీ విజ్ఞప్తిచేశారు.

కొత్తగూడెం గనుల్లో పనివారి సమ్మె

కొత్తగూడెం, మార్చి 9: జీతవాతాలూ, కరువుభత్యమూ పెంచవలసిందిగా కోరుతూ కొత్తగూడెం బొగ్గు గనుల్లోని కార్మికులు కొందరు నేటి నుంచి సమ్మెకు సమకట్టారు.

కార్మికులకూ, యజమానులకు మధ్య ఏర్పడిన ఈ తగాదాలో పరిష్కారం కుదుర్చుటకై ప్రాంతీయ లేబరుఆఫీసరు వెంకటనరసంగారు ఇప్పుడిక్కడికి వచ్చివున్నారు.

ఏకోవిధంగా పరిష్కారం కుదర్చడానికి బొగ్గుగనుల పనివారి యూనియన్ నాయకుడైన కె. సోమయాజులుగారూ, బొగ్గుగనులకు చెందిన లేబరు ఆఫీసరు రామచంద్రరావుగారు కూడ పాటుపడుతున్నారు.

ఆంధ్రకాంగ్రెస్ వ్యవహారాల నిర్వహణ: ప్రత్యేక కమిటీ

ఏప్రిల్ నెలలో సామాన్య సభ్యుల సమావేశం: ఢిల్లీనుంచి తిరిగివచ్చిన సంజీవరెడ్డిగారి ప్రకటన

మద్రాసు, మార్చి 10: "రాష్ట్ర కాంగ్రెసు కార్యవర్గ రాజీనామాను గూర్చి, రాష్ట్రకాంగ్రెసు పునర్నిర్మాణాన్నిగూర్చి కాంగ్రెసు అధ్యక్షులు పండిత జవహర్‌లాల్ నెహ్రూతో నేను సంప్రదింపులు జరిపాను. వెళ్లిపోయినవారు కాంగ్రెసులోకి వస్తే సంతోషంతో నేను ఆహ్వానిస్తాను. వారు సమరసంగా వ్యవహారాలు నడుపుకుందామంటే నాకేమీ ఆక్షేపణలేదు. రాష్ట్ర కాంగ్రెసు వ్యవహారనిర్వహణకు ఒక ఆడ్‌హాక్ కమిటీని నియమించడానికి ఏప్రిల్ మాసంలో సామాన్య సభ్య సమావేశాన్ని ఏర్పరుచదలిచాను" అని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షులు నీలం సంజీవరెడ్డిగారు నేడు ఢిల్లీనుంచివచ్చిన తరువాత ఆంధ్రపత్రిక ప్రతినిధికి చెప్పారు.

మద్రాసు శాసనసభల కాంగ్రెసు పక్ష నాయకత్వాన్ని గూర్చి, మంత్రివర్గనిర్మాణాన్ని గూర్చి ప్రశ్నింపగా కాంగ్రెసు అధ్యక్షులతో రాష్ట్రంలో ఉన్న ప్రస్తుత పరిస్థితులను చర్చించామనీ, రోజు రోజుకూ పరిస్థితులు ఎట్లా మారుతాయో పరిశీలింపవలసి ఉంటుందనీ, ఒక నిర్ణయము అంటూ ఏమీ జరుగలేదనీ, పరిస్థితులు ఇంకా ఒక రూపు పొందలేదనీ సంజీవరెడ్డిగారు అన్నారు.

తమిళ కాంగ్రెసు అధ్యక్షులు కె. కామరాజనాడారుగారు గూడా ఇవాళే ఢిల్లీనుంచి తిరిగివచ్చారు.

ధరలుతగ్గినందుకుబయట పడుతున్న దొంగధాన్యం

పాటియాలా, మార్చి 9: దేశంలో ధరలు తగ్గడం ప్రారంభించగానే ఇంతవరకు దాచివుంచిన బరి, గోధుమ మొదలైన ధాన్యాలు కొల్లలుగా బయటకి వచ్చి పడుతున్నాయి. పాటియాలా, తూర్పు పంజాబుకు సంస్థానాల నుంచివస్తున్న వార్తలు ఈవిషయాన్ని బాగా వెల్లడి చేస్తున్నాయి. అయితే అచ్చటిమార్కెట్లలో ఎవరు వీటిని కొనడంలేదు.

ఇక్కడే కాక జబ్బల్‌పూరులో గూడా ఇట్టిపరిస్థితే ప్రవర్తిల్లుతున్నది. ఇంతవరకు దొంగచాటుగా దాచివుంచిన ధాన్యాలు మార్కెట్టుకు కొల్లలుగా ఎక్కుతున్నాయి. గోధుమలు, బియ్యం ధరలు బాగా తగ్గిపోయినాయి. బియ్యం మణుగు 1 కి 17 రూ దొరుకుతున్నది.

అస్సాంలో జనపనార ధరలు తగ్గి మార్కెట్లలో వ్యాపారం స్తంభించిపోయింది. ఒక్క పంచదారకర్మాగారాలకు తక్కువ అన్నివస్తువుల ధరలు నిన్నటికన్నా ఇవ్వాళ తగ్గిపోయినాయి. పంచదారమాత్రం పౌండు 1 కి 1½ రూపాయి అమ్ముతున్నది. మైదా ధర 25% పడిపోయింది. బియ్యంధర మణుగుకు 10 రూపాయలు పడిపోయింది. నాసిరకం బియ్యం మణుగు 22 రూపాయల పైచిలుకు పలుకుతున్నది. ధరలు తగ్గాయన్న మాటేగాని, బజార్లో వ్యాపారం ఏమీ జరగడంలేదు.

హోలాపూరులో నేతిబట్టల వ్యాపారం అతినిగుత్తాసంగా సాగుతోంది. మార్కెట్‌లో 25 లక్షల రూపాయల ఖరీదుగల చీరలు వున్నాయన్న మాటేగాని కొనేవాడు కన్పించడంలేదు. ధరలుగూడా చీరకు 3, 4 రూపాయలు తగ్గిపోయినాయి.

పత్తినిలవయి రాజపాలయం బజారులో 10, 12

(2-వ పేజీ చూడుడు)

ఆచార్యభావేకు 5 లక్షల ఎకరాల సమర్పణ

ఉత్తర ప్రదేశ్ శాసన సభ్యుల నిర్ణయం

లక్నో, మార్చి 9: భూదానయజ్ఞం సందర్భమున యిప్పుడు ఉత్తరప్రదేశ్‌లో పర్యటిస్తున్న ఆచార్య వినోబాభావేకు 5 లక్షల ఎకరాలు సేకరించి సమర్పించడానికి 15 రోజులు పర్యటన సలుపనూనాలనుగా ఎన్నికయిన ఎసెంబ్లీ సభ్యులు నిశ్చయించారు. ఈ పర్యటన మార్చి 31న ప్రారంభమవుతుంది.

మార్చి ఆఖరులోగా అసెంబ్లీ కాంగ్రెస్ పార్టీనాయకునిఎన్నిక

పత్రికా ప్రతినిధుల గోష్ఠిలో ముఖ్యమంత్రి కుమారస్వామి రాజాగారి ప్రకటన

మద్రాసు, మార్చి 10: "కాంగ్రెసు అధిష్ఠాన వర్గం వారు మద్రాసు శాసనసభల కాంగ్రెసు పక్షాన్ని సమావేశపరచి ఒక నాయకుని ఎన్నుకోవలసిందిగా సూచించారు. మార్చి 27 వ తేదీన కాన్సులు ఎన్నికలకు శాసనసభ్యులు ఎల్లాగూ మద్రాసు వస్తున్నారు. ఆ ప్రాంతాల శాసనసభ్యులు ఒక నాయకుని ఎన్నుకోగలరు," అని మద్రాసు ముఖ్యమంత్రి పూనపాటి కుమారస్వామి రాజాగారు నేడు పత్రికా ప్రతినిధులకు చెప్పారు.

నాయకునిగా ఎన్నుకోబడేవారి పేర్లలో మీ పేరుగూడా ఉన్నదా అని అడ్డగా ముఖ్యమంత్రి ఇల్లా అన్నారు. "లేదని నేను చెబుతున్నాను. నాకు నాయకత్వం మళ్ళీ అవసరంలేదని చెప్పాను. నేను ఇల్లా చెబుతున్నా నా పేరు ఎవరన్నా సూచించినా, ఉన్నదని ఎవరన్నా అన్నా, ఆలోచింపబడుతోందన్నా దానికి నేను బాధ్యుడను గాను."

నాయకుని ఎన్నుకున్నాక మంత్రివర్గనిర్మాణం చేస్తారా అనగా ముఖ్యమంత్రి ఇల్లా సమాధానం ఇచ్చారు.

"నాయకుడు ధైర్యవంతుడు, సమర్థుడూ అయితే తిరువాంకూరు కొచ్చిన్‌లోవలెనే ఇక్కడా మంత్రివర్గం స్థాపిస్తాను అని చెబుతాడు. ఇంతకంటే తిక్కుపని నిష్పత్తిలో శాసనసభలో స్థానాలు వచ్చిన అక్కడే మంత్రివర్గం వస్తుంటే ఇక్కడ ఎందుకు ఉండకూడదు? మంత్రివర్గం స్థాపించే విషయంలో సంకీర్ణ మంత్రివర్గం ఉండాలో, వ్యవహారం ఎల్లా

(2-వ పేజీ చూడుడు)

ఐశ్వర్యంకంటె ఆరోగ్యం మిక్కిలి విలువైనది.
ప్రతి ఇంటికి ఒక సెట్టు నాణ్యమైన స్టెయిన్‌లెస్ తుక్కుపాత్రలు కావలెను.



తక్కువ ఖరీదులో మూడవ శ్రేష్ఠమైనవి దొరకును.
మా పోరూమ్‌కు వచ్చి మీకు కావలసినవి ఏరుకొనవచ్చును.
వ్యాపార లోగట్టాకు: శ్రాంసన్ అండ్ కో లిమిటెడ్,
151 బ్రాడ్వే, మద్రాసు. ఫోన్: 4521 పో.బా. 1219. Grams: Barapash.

—బి. ఐ. ఎస్. ఎన్. కం. లి.—
మద్రాసు-పెనాంగ్-సింగపూర్-దూరప్రాచ్యము
ఎస్. ఎస్. "శాంతియ"
బ్లిమరు యెక్కవలసిన యేర్పాట్లు:-
బర్మాలు లేనితిరగతులకు ఉ. 10 గం.లు. | 14 మార్చి 1952
సెలూను వ. 12 గం.లు. | సౌత్ క్వే వద్ద
మద్రాసునుంచి ప్రయాణంచేయు ప్రయాణీకులు 14.3.52 తేదీని మధ్యాహ్నము 1 గంట తరువాత వచ్చినయెడల వైద్యపరీక్షకు అవస్యమగుదురు. అందువల్ల వారు స్టీమరులో యెక్కుటకు అనుమతింపబడరు.
పెనాంగు, సింగపూర్ పోర్టు హెల్త్ రెగ్యులేషనుల ప్రకారము, ప్రయాణీకులు అందరు స్మాల్పటకములకు వాక్సినేషను, కలరాకు ఇనాక్యులేషను చేయించుకొన్నట్లు ఇంటర్నేషనల్ కాన్సిలరీ కన్వెన్షన్ సర్టిఫికేట్ గవర్నమెంటు లేదా మునిసిపల్ హెల్త్ ఆఫీసరుచే తుదర వరపబడిన క్రమమైన సర్టిఫికెట్లు కలిగియుండవలెను.
బిన్నీ అండ్ కో (మద్రాసు) లిమిటెడ్,
7, అక్స్మినియ కోవీ వీధి, మద్రాసు.

గంటల పంచాంగం

ఖర సం॥ ఫాల్గుణ శు॥ పూర్ణిమ
1952 మార్చి 11 మంగళవారం
మం॥పూర్ణిమ రా 11-43 పూర్వరా 9-14
వర్జ్యం లే 4-55 ల
శు॥ ప్రథమ మార్చి 12 బుధవారం
బు॥ ప్రథమ రా 3-40 ఉ రా 10-47
కే వర్జ్యం ఉ 6-36 వ.

ఆంధ్రపత్రిక

ఒక రేయని యొకపరిచిన నవరసపరి.
యత్రియము తన మనంబున కగు నా
నొదుతకు నవిపేక్షుకునికి పరాయణము
పరమపర్మనకమగుం జెల్లన్. (మహాభారతము)

ఖర సం॥ ఫాల్గుణ శు॥ పూర్ణిమ
మంగళ వారం

ఆదర్శప్రాయమైన రాజ్యాధిపతి

భావనగర్ మహారాజా గారు రాష్ట్ర గవర్నరు పదవిని విరమించి తిరిగి తమ సంస్థానమునకు వెళ్లిపోవుచున్న ఈ సమయములో రాష్ట్ర ప్రజలందరు వారికి, భావనగర్ మహారాణికి హృదయపూర్వకమైన వీడ్కోలునొసగుచున్నారు. భావనగర్ దంపతులు ఈ రాష్ట్రంలో వున్న మూడున్నర సంవత్సరాల్లోనూ ప్రజల, వారు ఏ వర్గానికి చెందినా, ఏ మతానికి చెందినా, ప్రేమాభిమానాలను అత్యధికంగా మూటగొన్నారు. రాష్ట్రప్రజలు వీరిని పరాయి రాష్ట్రానికి చెందినవారుగా భావించలేదు. వీరు తాము పరాయి రాష్ట్రానికి వచ్చినట్లుగా ప్రవర్తించలేదు. శనివారంనాటి వీడ్కోలుసభలో ముఖ్యమంత్రి శ్రీ కుమారస్వామి రాజాగారు చెప్పినట్లు "సౌజన్యము, నిరాడంబరత్వము, కలుపుగోలుతనము వల్ల" గవర్నరు దంపతులు అన్ని వర్గముల ప్రజలకు ప్రేమపాత్రులైనారు.

ప్రజాస్వామిక పద్ధతులలో ఆటే అనుభవం లేని సంస్థానాధీశ్వరుడు స్వతంత్ర భారతంలో మద్రాసులాంటి పెద్ద రాష్ట్రానికి గవర్నరుగా నియమింపబడినప్పుడు స్వర్గీయ సర్దార్ పటేల్ చేసిన ఈ నిర్ణయం ఎంతవరకు సముచితమైనదా అని పండితులు వెల్లడించిన వారు లేకపోలేదు. ఈ రాష్ట్రం బహుభాషా ప్రాంతాలతో కూడినది. ఆర్థికంగా ఒక ప్రాంతానికి, ఒక ప్రాంతానికి ఎంతో తేడావున్నది. ఒక ప్రాంత ప్రజల అపేక్షలకు, ఇతర ప్రాంత ప్రజల అపేక్షలకు ఎంతో భేదమున్నది. ఇన్నితరగతుల ప్రజల మనస్తత్వాన్ని గ్రహించి, వారి కోర్కెలను తెలుసుకొని వారి కష్టసుఖాలను అవగతం చేసుకొని వారందరికీ సన్నిహితులు కాగలగడం సామాన్యులకు సాధ్యంగాదు, భావనగర్ దంపతులు ప్రజాభ్యుదయ కార్యక్రమాలన్నింటిలోనూ ప్రత్యేక ఆసక్తి తీసుకొని, ఆ కార్యక్రమాల నిర్వహణకు ఎంతగానో సహాయపడినారు. రాష్ట్రగవర్నరు రాజ్యాధిపతి మాత్రమే గాదని, రాష్ట్రంలో నిత్యపరిపాలనకు సంబంధించని అనేక ప్రధానపనుల నిర్వర్తించుటలో రాష్ట్ర అధిపతి వహించవలసిన బాధ్యత ఎంతో గలదని భావనగర్ మహారాజా గారు నిరూపించారు.

రాబోవు అయిదు సంవత్సరాల్లోనూ ఈ రాష్ట్రం ఎన్నో చిక్కుసమస్యలను ఎదుర్కొనవలసి వుంటుంది. ఈ సమస్యల పరిష్కారానికి అన్ని వర్గాలను సమైక్యం చేయవలసిన అవసరం వుంది. అట్టి సమైక్యతా సాధనకు సమర్థత, శక్తిగల భావనగర్ దంపతులు ఇప్పుడే ఈ రాష్ట్రం వదలి వెళ్లిపోవడం విచారకరం.

క్రొత్త గవర్నరుగా పదవిని స్వీకరణచేసిన శ్రీ ప్రకాశ్ గారు అపూర్వ, అసాధారణ పరిస్థితుల లో ఈ రాష్ట్రానికి వచ్చారు. సామర్థ్యంలో వీరు, వీరికిముందు ఈ బాధ్యతల నిర్వహించిన వారికి ఎంతమాత్రం తీసిపోరు. ఈ రాష్ట్రంలోని ప్రముఖనాయకులు అందరూ వీరికి పరిచితులే. గవర్నరుపదవి వీరికి క్రొత్తగాదు. ఈ రాష్ట్రంలో నేడేర్పడియున్న మాదిరి పరిస్థితులుకూడా వారిదివరలో ఎదుర్కొనియుండినట్టివి గాదు. పాకిస్తాన్ లో ప్రథమ భారత హైకమీషనరుగ, అస్సాం గవర్నరుగ సంపాదించిన అనుభవంతో వారు ఈ రాష్ట్ర సమస్యలను సంతృప్తికరంగా పరిష్కరింపగలరు. వారు పదవిని స్వీకరిస్తున్న ఈ శుభసమయంలో మా హృదయపూర్వక స్వాగతం.

ధరల తగ్గుదల: నిలవ ధాన్యం విడుదల

(1-వ పేజీ తరువాయి)

లక్షలరూపాయల ప్రతి అమ్మక పేరు కొనిపోయి వుంది. రైతులవద్దనుంచి ప్రతి ఎవరుకొనడంలేదు. రాజపాలయం ప్రతిత్పత్తిదార్ల సంఘంవారు తమ కష్టనిష్ఠురాలను తెల్పుకొంటూ కేంద్ర పరిశీలనమంత్రికి విజ్ఞప్తులు పంపుకున్నారు.

రాజమండ్రి మార్కెట్‌లో ధరలు

ది 28-1-22 తేదీని సీలోన్ కొబ్బరి దిగుమతీమీదపన్ను తీసివేసినట్లు ప్రభుత్వప్రకటన వెలువడినది మొదలు కొబ్బరినూనె ధర ఒక్కసారిగా తగ్గినది.

బాడు డబ్బా ఖరీదు రు. 86/- నేడు రు. 24/- దరిమిలా ఫిబ్రవరి 15 తేదీనుంచి బాగా ధరలు పడిపోవటం ప్రారంభించాయి! నిజాలకు ఎగుమతు లేకపోవటమువల్ల—బ్యాంకర్లు-బాంకులు డబ్బు పెట్టుబడులు యిచ్చుట తగ్గించటంవల్లా మరింత మందగించాయి!

పంట ఎక్కువగా వుండుటవల్ల ఉభయగోదావరి జిల్లాలలో ధర తగ్గినది చెల్లము-ధనియాలు మాత్రమే.

ధరలు

	ఫిబ్రవరి 15 నాటి	27-2-52 నాటికి
పెసలు బస్తా రు.	39/-	32/-
మినుములు ,,	38/-	28/-
కందులు ,,	31/-	25/-
ధనియాలు పుట్టి 1 కి	350/-	180/-
ఉలవలు	260/-	180/-
మిర్చి	13/-	10/-
చెల్లం మణుగు 1 కి	8/-	1-4-0 టు 2-4-0
పసుపు ,,	5/-	8/-

మిల్లులో తయారయిన వాటిలో రాజమండ్రి మార్కెటులో పట్టులు రూపాయికి 0-6-0 ధర తగ్గింది.

ఫిబ్రవరిలో		ఇప్పుడు
గోనెసంచులు	185/-	135/-
బంగారం మేలిమి	105/-	86/-

ధనియాలు క్రిందటి సంవత్సరం పుట్టి 700/- అమ్మినది. అందుచేత చాలమంది రైతులు సిగరెట్టు పొగాకు మాని, ఉపాంట వేశారు. పంట ఎక్కువవల్ల యీ తగ్గుదల వచ్చింది.
(స్వ. వి.)

సూర్యాపేట మార్కెటు మూసివేత

సూర్యాపేట, మార్చి 7: ఇటీవల ధరలన్నీ తగ్గిపోయి వ్యాపారవర్గాల వ్యాపారాదులలో ప్రతిస్తంభన ఏర్పడినకారణంగా, స్థానిక మార్కెటు 15 రోజులు మూసివేయనిర్ణయించినట్లు తెలుస్తున్నది. గతఖరీదుగోజులనుండి మార్కెటు మూసివేయబడింది.

ఖమ్మంమెట్టు మార్కెటు

ఖమ్మంమెట్టులో ఫిబ్రవరి మధ్య నుండి ఆఖరువరకు గమనిస్తే మార్కెటులో పరకులధరలు విపరీతంగా తగ్గిపోయినవి. అందువల్ల హెచ్చు నిలువలు చేసిన రైతులు, వ్యాపారస్థులు విపరీతమైన నష్టానికి గురియైనారు. డబ్బు చేతులలోతిరుగక మూయబడిపోయి వ్యాపారం స్తంభించిపోయింది. 8 దినాల నుండి మార్కెటులో చేరాలు బొత్తుగా జరుగుటలేదనే చెప్పాలి. మొన్న కందులుపల్లం 1 కి రూ 22/- చొప్పున అమ్మింది. శనగకొయబంస్తు రావటం లేదు. ఎవరైనా ఒకరూ అరా వచ్చినా 25 రూ.కు యిస్తారా అని అడగటమూ, వచ్చినబండి తిరిగి వెళ్ళటమూ తటస్థిస్తూవున్నది ఈ పరిస్థితి ఎప్పుడు సవరింపబడుతుందో తెలియటంలేదు.

రాయలసీమలో మున్షీ పర్యటన

(1 వ పేజీ తరువాయి)

స్థితిలో ఉందడానికి యేవిధా జరగలేదని తేలింది.

బావులలో నీరులేక పోవడానికి కారణ మేమిటని మున్షీగారు, కలెక్టరును అడుగగా, 35 అడుగులకు పైగా త్రివ్వితే నేగాని నీరు పడదని, యిక్కడ నేల అలాంటిదని జవాబు చెప్పారు. గ్రామంలో ఉన్న రెండు బావులలో ఒకదానిని వెంటనే మరమ్మతు చేయించగలనని మున్షీగారు వాగ్దానం చేశారు.

మేతిలేక పోవడంవల్ల తమ పశువులను, యితర ప్రాంతాలకు పంపామని, ప్రక్కనున్న అడవులలో మేతి తెచ్చుకోవచ్చునని ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసినా, మేతికోసం వల్లినవాళ్లపై అధికారులు కేసులు పెడుతున్నారని గ్రామస్థులు మంత్రిగారికి సవివరంగా చెప్పుకొన్నారు. ఈప్రాంతంలోఉన్న పస్లయిఫాసలీసు బాకుచేయించినట్లయితే, 6 చెరువులకు పుష్కలంగా నీరు లభిస్తుందని, యిప్పటికి యిందునిమిత్తం 8500 రూ. లు మాత్రం మంజూరుచేయబడినదని గ్రామస్థులు తెలుపుకొన్నారు.

ఈ ప్రాంతంలోఉన్న గ్రామాలలో నూటికి 60 జమీందారీ ఇనాందారీ గ్రామాలు. ఇంతవరకుపేటినిప్రభుత్వం స్వాధీనం చేసుకోలేదని తెలియవచ్చింది. జమీందారీ రద్దుచట్టంవల్ల ఏవిధంగాను తమకు లాభించలేదని, రైతులు మంత్రిగారితో మొరపెట్టుకొన్నారు.

ప్రజలు చెప్పుకోదలచింది చెప్పనివ్వండి. అడ్డురాకుడు అని స్థానికఅధికారులను మున్షీగారు మందలించారు. ప్రజలతో తమకు సానుభూతిగల కావాలని, వారి సుఖదుఃఖాలను తెలుసుకోవాలనిఅభిలషిస్తున్నామనిఅంటూ మున్షీగారు, అక్కడఉన్న గ్రామస్థులను అనేక ప్రశ్నలు అడిగారు.

కొత్త ఇరిగేషన్ పనులు చేయడానికి, ఉన్నవాటిని మరమ్మతుచేయడానికి, పాడుపడిన చెరువులను బాగుచేయడానికి గ్రామస్థులుస్వచ్ఛందంగా కొంత కూలిపని చేయాలని ఉన్నదని, ముఖ్యంగా ధనికులు ప్రజాసామాన్యం యొక్క దుస్థితినివారించుటకు, తద్వారా తమకుతాము సహాయంచేసుకోగలుగుటకు, యథాశక్తితోడ్పడాలని మంత్రిగారు సలహాయిచ్చారు.

ఈగ్రామంలో ఉన్న పెద్దయిబ్బందల్లా మంచినీళ్లులేక పోవడం. మిగతా గ్రామాల్లో మాదిరి, కూలివానికి పని లేక పోవడము స్వయంగా బ్రతుకగలగడానికి పనియెప్పుడు దుర్లభమైందో, అప్పుడే ఆతను, యితరుల దయాధర్మాలపై వ్యక్తుల సహాయముపైగాని లేదా ప్రభుత్వసహాయముపైగాని—ఆధారపడి బ్రతుకు నెళ్ళబుచ్చవలసిన దుస్థితి యేర్పడింది. పని చేయటానికి రెక్కలున్నా, రెక్కలులేని పక్షి అయినాడు. దానితో అతిని ఆత్మగౌరవం కూడా నశించింది,

ఈప్రాంత మంతటికి సాగుకు ఉపయోగపడే చెరువులు రెండుమాత్రం ఉన్నాయి. ఇందులో పుట్టి రేణిగుంట చెర్వు ప్రస్తుతం మరమ్మతులో ఉన్నదని అధికారులే చెప్పారు.

ఈ చెర్వుకు వెంటనే మరమ్మతు చేయిస్తానని మున్షీగారు హామీయిచ్చారు.

"ఇలాంటిపనుల విషయంలో గ్రామస్థులు ఐచ్ఛికంగా కొంత కూలిపని చేసే ప్రభుత్వ ప్రయత్నాలతో సహకరించడం అవసరం. ముఖ్యంగా డబ్బున్నవారు—బీదవారుగారు—తమకున్న కూలిజనంలో 4 వంతు, యిచ్చి భూమిసేవ నిర్మాణానికి సహాయపడలేరా. పొలంలేని బీదబిక్కి విషయమై ప్రభుత్వం శ్రద్ధవహిస్తూంది. ఈ విపత్తు స్థితిలో ప్రజలకు ప్రభుత్వం శాయశక్తులా సహాయపడుతుంది. అయితే అందరు స్వయం సహాయంపై ఆధారపడడం నేర్చుకోవాలి. తమ స్థితిగతులను, పిల్లవంతి వరకు అన్య సహాయాపేక్ష లేకుండా, తామే బాగుచేసుకోవాలన్న దీక్ష ఉత్సాహము అలవర్చుకోవాలి. ఇది నా గ్రామము, దీనిని అభివృద్ధి చేసుకోవలసిన బాధ్యత నాది అన్న భావం ప్రతి ఒక్కడికీ కలగాలి. సమష్టి ప్రజా క్షేమానికి ప్రతి ఒక్కని ఉత్సాహపూరితమైన తోడ్పాటు కృషి అవసరం.

ఈ చెరువు మరమ్మతుకు కావలసిన డబ్బు మంజూరు అయ్యేట్లు చూస్తానని హామీయిస్తూ యిలా అన్నారు: క్షామ నివారణకు యేపని తలపెట్టినా అది తాత్కాలిక ఉపశమనాన్ని కలిగించేదిగా గాకుండా శాశ్వత ప్రయోజనాన్ని చేకూర్చేదిగా ఉండాలి. ఈ ప్రాంతాలలో యెక్కడా పెద్ద నది లేదు మీలేక పోవడంచేత మేజర్ ఇరిగేషన్ ప్రాజెక్టు సాధ్యంగాదు. ఏటేటా యిలాంటి క్షామ ఉపద్రవం లేకుండా, శాశ్వత ప్రయోజనాన్నిచ్చే మైనరు ఇరిగేషన్ ప్రాజెక్టులనుఅనేకంనిర్మించవలసిఉంటుంది. చెరువులు బావులు, చిన్నపంట కాలవలు యిత్యాది పనులను, భూమిసేవ అయితే సమర్థించి నిర్వహిస్తుంది. డబ్బున్నవారు స్వయంగా కాయకష్టం చేయలేక పోయినా డబ్బిచ్చి కూలీలను సహాయంగా పంపవచ్చు. విద్యావంతులైనయువకులు, యీఉద్యమంలోచేరి రైతులకు తోడ్పడాలి. శాశ్వతంగా క్షామ ప్రమాదంలేకుండా చేసుకోవాలంటే, భూమిసేవను నిర్మించుకోడానికి యిప్పుడే పూనుకోండి" అని మున్షీగారు సలహా యిచ్చారు.

ఆ సమ్మట మంత్రిగారు గ్రామపెద్దలతో కొందరినిపిల్చి, యీ క్లిష్ట సమయంలో, సహాయపడ వలసిందిగా చెప్పారు. ముందట యేదో పాటలు చెప్పబోవారుకాని తదనంతర సహాయపడుటకు వారు ఒప్పుకున్నారు.

అడవిలో గొడ్లను మేపుకోనీయ వలసిందిగా మద్రాసు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని, యిందువల్ల మేతి కరువు చాలాభాగం తీరిపోగలదని మంత్రిగారు నమ్మడంలేదు.

అక్కడినుంచి, మంత్రిగారు తమ బృందంతో, గాజులమాన్యం గ్రామం రేషన్ దుకాణం చూడడానికివెళ్లారు. దుకాణంలో ఉన్న గోధుమలను తినఖీచేసి బాగున్నాయన్నారు. దుకాణంలో తమకిస్తున్న ఆహారధాన్యం యెలా ఉంటున్నదని, మంత్రిగారు అక్కడి చేరిన గ్రామస్థులలో ఒకణ్ణి అడుగగా 'మెలో' బాగా ఉంటున్నదని ముట్టి అనే యేమీ లేదని చెప్పాడు. గ్రామంలో నీళ్లు లేవని, డోటబావులు ఎండిపోయాయని, యేడాదొన్నిబావులు తప్ప అన్నీ పట్టిపోయినవని గ్రామస్థులు మంత్రిగారికి విన్నవించుకొన్నారు. ఈ సమయంలో ప్రదర్శనం మాదిరిగా అక్కడచేరిన కొందరు, "యింకా ఎక్కువ గంజి కేంద్రాలు పెట్టాలి" అని నినాదాలు చేశారు. వాళ్లలో కొందరిని మంత్రిగారు దగ్గరకుపిల్చి, మీ యిబ్బందులు లేమిటని అడిగి తెలుసుకొని వాటిని నివారించడానికి శక్తివంచన లేకుండా సహాయపడతానని అన్నారు. నీళ్లు గాని, మేతిగాని లేనందున తిరుపతి గణంలో ముప్పాతిక మూడువంతులను పొరుగుజిల్లాలకు పంపవలసి వచ్చిందని, బుణాలిచ్చే విషయంలో పక్షపాతం చూపితిగదని, వారు విన్నవించారు. భూమిసేవలో చేరిసహకరిస్తారా అని అడుగగా తప్పకుండా అన్నివిధాలా సహకరిస్తామని బదులు చెప్పారు. ఊట కాల్వలు చెరువులు మొదలైన వాటి మరమ్మతు పనులు సక్రమంగా ప్రారంభింపబడలేదని ఫిర్యాదు చేశారు. 'ఏపని మంజూరు అయినప్పటికీ అది వారం రోజులలో ప్రారంభమయ్యేట్లు చూడమని' మంత్రిగారు, కలెక్టరును ఆదేశించారు.

పెన్సిల్ రేషన్ ఇప్పించవలసిందని గ్రామస్థులు కోరగా మద్రాసు రెవిన్యూమంత్రి సీతారామరెడ్డిగారు పెన్సిలనూలు ప్రస్తుతం ఆపుచేయబడిందని, ఈ విషయమై ఇంకా ఆలోచిస్తానని, వాగ్దానం చేశారు. అక్కడి నుండి, మంత్రిగారు వారిబృందము పుత్తూరు తాలూకా పూడిగ్రామం వచ్చారు. గ్రామస్థులు తిమ్మెదుర్కొంటున్న కరవు పరిస్థితులను నివారించుటకు సత్వరం జరుగవలసిన పనులను తెలుపుతూ ఒక విజ్ఞాపన సమర్పించారు. రేషన్‌లేని ప్రాంతాలలోగూడా 12 ఔన్సుల రేషన్-6 ఔన్సుల బియ్యం 6 ఔన్సులు మిగతా ధాన్యం ఇప్పించవలసిందిగా గూడా ఈ విజ్ఞాపనలో కోరారు. గ్రామంలోఉన్న 70 బావులలోను, ఒక్కబావిలో మాత్రమే నీరున్నదని ఈ నీరైనా రెండు నెలలకు మించి రాదనీ, తెలియజేశారు.

రేషన్‌లో బియ్యం ప్రమాణం హెచ్చించాలన్న అభ్యర్థనకు మున్షీగారు సమాధానం చెబుతూ, "బియ్యం సరఫరా బాధ్యతి పర్తకులకు యథేచ్ఛగా వదలితే, యెక్కడి నుంచైనా సరే బియ్యం తెప్పించి ప్రజలకు కావలసినన్ని సరఫరా చేస్తారనే అభిప్రాయం కొందరికి ఉన్నది. యిది చాలా పొరపాటు అభిప్రాయం. ప్రజలెవరూ దీన్ని నమ్మవద్దు. ప్రపంచవలుమూలలనుంచి, దొరకినంతవరకూ బియ్యం తెప్పించడానికి ప్రభుత్వం శాయశక్తులా ప్రయత్నిస్తున్నది. ఇప్పటి పరిస్థితులలో ఉన్నంతలో మనం సర్దుకొని జీవించాలి అని సలహా యిచ్చారు. పిమ్మట మున్షీగారు కదిరి మంగళం చెరువు చూచారు. చెరువు మరమ్మతు పని యిదివరకే మంజూరై ఉన్నట్లయితే, వెంటనే పని ప్రారంభించాల్సిందని కలెక్టరుతో చెప్పారు.

కాళ్వేటినరం మహారాజా అయిన కుమారస్వామి రాజా ఎం. ఎల్. ఎ. గారు మున్షీగారిని కలుసుకొని బావులకు సబ్సిడీలు మంజూరు చేయించవలసిందిగా కోరారు. కొరకంబాడి గ్రామంనుండి రేణిగుంట మిషన్ హాస్పిటల్ పల్లి వల్లి వప్పుడు పరిసర గ్రామస్థులు మంత్రిగారి వద్దకు వచ్చి ప్రభుత్వం 50 నుండి 100 రు. లవరకు మాత్రమే బుణా లిప్పిస్తున్నదని, తమ అవసరాలకు చాలడంలేదని, కనీసం 200 రు. లయినా యిప్పించాలని మొరపెట్టుకొన్నారు. తమ దుస్థితి నివారించడానికి వెంటనే, ఊట కాలవలను మరమ్మతు చేయాలని గూడా అర్థించారు కదిరిమంగళం చెరువువద్ద మంత్రిగారికి చేతితోవడికిన నూలుదండ మేడలో వేశారు.

ఈ గ్రామాలను చూచుకొని ఉదయం 10 గం॥ లకల్లా కేంద్ర ఆహార మంత్రి, వారివెంట వెళ్ళిన మద్రాసు మంత్రులు, అధికారులు రేణిగుంటకు మరలివచ్చారు.

రేణిగుంటలో, మున్షీగారు మద్రాసు మంత్రులను, ముఖ్య అధికారులను అనధికార ప్రముఖులను సమావేశపరచి తన పరిశీలనాసభావాలను వారికి తెలియజేశారు. ఇలాంటి విపత్సమయంలో సోదర మానవులకు సేవచేయాలనే ఆసక్తితో, ప్రతి గ్రామంలోనూ, పట్టణంలోనూ ప్రజలే సహాయసంఘాలను యేర్పాటు చేసుకొంటూ, ప్రభుత్వ సహాయాన్ని ఆపేక్షిస్తుండడం మంచిదని, ప్రభుత్వం ఒక సహాయంత్రం గనుక, వెంటనే కదలిక పుట్టదని మున్షీగారు వారితో అన్నట్లు తెలియవచ్చింది.

స్థానికంగా నాయకులుగా ఉన్నవారు యిప్పుడు శాలా ప్రముఖపాత్రను నిర్వహించి, తమకు ప్రమాదంనుండి ప్రజలను కాపాడాలని, పాత్ర పరిరించారు.

నిర్ణీత కార్యక్రమం ప్రకారం, మున్షీగారు రేణిగుంట నుండి బొంబాయి ఎక్స్‌ప్రెస్‌లో ముద్దనూరుకు బయలుదేరారు. స్టేషనువద్ద అనేకమంది అధికారులు, అధికారముఖ్యులు వారికి వీడ్కోలిచ్చారు.

పుత్తూరుతాలూకా ప్రజల విజ్ఞప్తి

ఈ దేశీతి భూమిశిస్తులను, ప్రభుత్వానికి చెల్లించవలసిన అన్ని బాకీలను బుణాలను వసూలుచేయడం నిలిపివేయాలని, కోరుతూ పుత్తూరుతాలూకా రైతులు ఒక విజ్ఞప్తి సమర్పించారు. ఆ విజ్ఞప్తిలో యింకా యిలా ఉన్నది.

"అన్ని గ్రామాలలోనూ గంజి కేంద్రాలు యేర్పాటు చేయాలి. రైతులకు జీవనభృతి బుణాలను ఉదారంగా యివ్వాలని, మైనరు ఇరిగేషన్ పనులను, కనీసం రెండుమైళ్ళకు ఒకటైనా ప్రారంభించాలి. తాగుటకు ఉపయోగపడేందుకు కొత్తబావులను తవ్వాలి. ఉన్న బావులను పూడికతీయించి లోతుగా త్రవ్వాలి. రైతులకు కొనుగోలుశక్తి పడిపోయినందున రేషన్ ధాన్యాలను సగం ధరలకు యిప్పించాలి. రేషన్‌లేని ప్రాంతాల్లో గూడా రేషన్ ప్రమాణాన్ని 12 ఔన్సులకు (6 ఔన్సులు బియ్యము 6 ఔన్సులు మిగతా ధాన్యము) పెంచాలి. చౌకధరలకు పప్పులకు మేతి సరఫరా చేయాలి.

ఈ విజ్ఞాపనను, సి. ఆర్. అమ్మనలాయి వాయకర్, షేక్ ఇమామ్‌సాహెబ్ ప్రభృతులు మంత్రిగారికి సమర్పించారు. కేంద్ర ఆహారమంత్రిచే క్షామ పరిస్థితుల పరిశీలనకు, జిల్లా అధికారులు ఎంచిన యీ రెండు గ్రామాలు-కొరకంబాడి, గాజులమాన్యం - ఎడారిలో సరస్సుల లాంటివని, యీ రెంటిలో నూ క్షామ పరిస్థితుల తీవ్రత కన్పించదని జిల్లా అంతటా పరిస్థితులు యీ గ్రామంలో ఉన్నట్లే ఉంటాయని భావించవలదని, మున్షీగారికి విన్నవించారు.

తిరుపతి ప్రజల తరపున కొందరు మంత్రిగారిని దర్శించి, తిమప్పట్టణంలో చిట్టబద్ధమైన రేషన్ ఉండాలనేతమ అభిలషిస్తున్నప్పటికీ, కొన్ని పట్టణాలలో ఉన్నట్లుగా ఆహార ధాన్యాల యథేచ్ఛావిక్రయానికి అవకాశం కల్పించాలని కోరారు. పరస్పర విరుద్ధమైన యీ రెండు ఒకచోట అమలులో ఉండడం సాధ్యంగాదని మంత్రిగారు జవాబు చెప్పారు. అధికారులు, అనధికారులు క్షామమును గురించి గోరంతలు కొండంతలుగా చెప్పి, ప్రజలలో అనవసర భయాందోళనలను రేకెత్తించవద్దని అధికారులకు, అనధికారులకు మంత్రిగారు సలహా యిచ్చారు.

కడపజిల్లాలో పర్యటన

మద్రాసు రెవిన్యూ మంత్రి హెచ్. సీతారామరెడ్డి ప్రభృతులు వెంటరాగా కడప జిల్లా పర్యటనకు బయలుదేరిన మంత్రి మున్షీగారు, నిన్న మధ్యాహ్నానికి కడప మండలానికి క్షామ పరిస్థితులు దారుణంగాఉన్న, రాజంపేట, రాయచోటి తాలూకాలను చూడకపోవడంచేత, మీ పర్యటన విఫలమైనట్లేనని, జి. వెంకట్రామారెడ్డిగారు మంత్రిగారితో అన్నారు. స్వల్ప వ్యవధిలో అన్ని ప్రాంతాలు చూడడం సాధ్యంగాదని, మున్షీగారు సమాధానం చెప్పారు.

గంజి పంపిణీ కేంద్రాలలో ప్రజలకు చాలినంతగంజి పోయడంలేదని ఆ పోసే కొద్దిమాత్రం గంజియైనా భుక్తయోగ్యమైనది కాదని కొందరు మంత్రిగారికి చెప్పుకొన్నారు. ఈ గంజి కేంద్రాలను నిర్వహిస్తున్నవారు గంజి పంపిణీని సక్రమంగా జరుపకపోతే, ప్రభుత్వమే ఆ బాధ్యతి స్వీకరిస్తుందని మంత్రిగారు హామీఇచ్చారు.

రాయలసీమను క్షామప్రాంతంగా ప్రభుత్వం యెందుకు ప్రకటించలేదు అని ప్రశ్నించగా, క్షామ నివారణకు అవసరమైన పనులన్నీ అమలుజరుపుతున్నప్పుడు క్షామప్రాంతంగా ప్రకటించడమెందుకని మున్షీగారు జవాబిచ్చారు. "ఆకలివల్ల యే ఒక్కరినీ ప్రభుత్వం చావనివ్వదు" అని మంత్రిగారు హామీ యిచ్చారు.

"అనవసర ఆవేశాలు పెంచుకొని నినాదాలు చేయవద్దు. స్వచ్ఛందదళాలుగా యేర్పడి ప్రజలకు సహాయం చేయండి. అదిచేతిగాకపోయినట్లయితే, ఆ బాధ్యతి ప్రభుత్వానికి వదలి ఊరుకోండి" అని తివవద్దకు స్థితిగతులను నివేదించుకో వచ్చినవారికి సలహా యిచ్చారు.

ఎర్రగుంట్ల గ్రామంవద్ద ప్రజలు తామెదుర్కొంటున్న నీటి కొరతకొన్ని గురించి చెప్పుకొన్నారు. ఈ గ్రామంలో ఉన్నవి నాలుగు బావులు.

రైల్వే స్టేషనునుండి నీటిసప్లయికి యేర్పాటు చేశామని కలెక్టరు చెప్పారు. బియ్యంధర చాలా హెచ్చుగా ఉన్నదని ఒక వృద్ధుడు ఫిర్యాదు చేశారు. ముద్దనూరువద్ద జిల్లాబోర్డు అధ్యక్షుడు టి. పుల్లారెడ్డిగారు, తమ జిల్లా తక్షణావసరాలను తెలుపుతూ, ఒక విజ్ఞాపన సమర్పించారు.

పులివెందల తాలూకా

కొంతతడవు విశ్రాంతి తీసుకొన్న పిమ్మట, నిర్ణీత కార్యక్రమంకంటె అరగంట ఆలస్యంగా మంత్రిగారు, వారి బృందము పులివెందల తాలూకా పర్యటనకు బయలుదేరారు. మున్షీ వారి పరివారము, వల్లబల్లి గ్రామంవద్ద ఆగి అక్కడ గంజిపంపిణీ కేంద్రాన్ని తనిఖీ చేశారు. మున్షీగారు గంజిని పరీక్షించి చూచారు.

అప్పుడే గంజి సేవిస్తున్న ఒక వృద్ధ కాయుడ్ని మంత్రిగారు పిలిచి, తనకు పనిచేయగల శక్తి ఉండేగా, యీ ధర్మప్రభుత్వం బలిమై దొందుకు ఆధారపడి బ్రతుకుతున్నావు" అని ప్రశ్నించారు. "చేయడానికి పని చూపిందండి. అది దొరక్క పోవడమే నాయీ దుర్దశకు కారణం" అని అతను బదులు చెప్పాడు. "గంజి మంచిదికాదని, అదైనా సరిపోయినంత లేదని" కొందరు ఫిర్యాదు చేశారు. ఆ గ్రామానికి చెందిన 80 యేండ్ల ముదుసలి స్త్రీ గంజి చాలడం లేదని చెప్పుకొన్నది. మల్లెల గ్రామంవద్ద మంత్రిగారు, మల్లెల లాపనూరు రోడ్డు పనులు చూచారు. 13½ మైళ్ల పొడవున వేయాలని సంకల్పించిన రోడ్డుయిది. ప్రస్తుతంపని సాగుతున్నది. ఇంతవరకు 10 మైళ్ళ పొడవున రోడ్డు నిర్మాణం పూర్తి అయింది. ప్రతి రోజూ 1500 మంది కూలీలు పనిచేస్తున్నారు. ముస్లీవారి బృందము, యీ రోడ్డుమీదుగా జీపులో వెళ్ళి తనిఖీ చేశారు. కంట్రాక్టరు నుగ కూలీకి రోజుకు 1-4-0 ఆడకూలీకి 0-14-0 కూలి యిస్తున్నారని యిది చాలదని, ప్రభుత్వ శాఖవారే, యీ పని నిర్వహించి చూడాలని కూలీలు నివేదించారు. మల్లెల గ్రామంవద్ద, గ్రామస్థులు, కొండవాగును, తమ పంట చెనులోకి మళ్ళించాలని అర్థించారు. తోవలో తోడూరు గంజి కేంద్రాన్ని మంత్రిగారుతనిఖీ చేశారు. జొన్నలకంటె, మైలో చాలా ఖరీదుగా ఉన్నదని, కంట్రాక్టరుయిచ్చే కూలీలు గిట్టుబాటుగా లేవని, ప్రస్తుత పరిస్థితుల బట్టి రోజూ రెండు రూపాయలు కనీస కూలిగా నిర్ణయించాలని మనవిచేశారు.

గంగిరెడ్డిపల్లె గ్రామస్థులు గంజి కేంద్రం పెట్టించాలని అడిగారు. ఇనగలూరు-బోలపల్యం రోడ్డు వేయించాలని, ఇనగలూరు గ్రామస్థులుకోరారు. పులివెందలతాలూకా పర్యటన ముగించుకొని మంత్రిగారు, సపరివారంగా ముద్దనూరు తిరిగివచ్చారు.

మున్షీగారి తొలిరోజు పర్యటన

(ఆంధ్రపత్రిక ప్రత్యేకవిలేఖరి)

ముద్దనూరు, మార్చి 10: కరవుకాటకాలతో సంక్షుభితమైన రాయలసీమలో, కేంద్ర ఆహారశాఖామంత్రి మున్షీగారి తొలిరోజు పర్యటన చెప్పుకోదగ్గ విశేషమేమీ లేకుండా నిరాడంబరంగా ముగిసినది. ప్రతిచోట, ముఖ్యంగా పల్లెప్రాంతాలలో, బక్కచిక్కి కళ్యమాత్రావశిష్టమైన ప్రజ, ఎండిన చెరువు బారిన ఎడారిభూమి, ఒండుకట్టుకపోయిన పంట కాల్వలు-యివే రాయలసీమలో యీనా డివటికివచ్చేవారి కంటకగుపడే దృశ్యాలు ఇదివరకెన్నడూ ఎరుగనంతి దారుణంగా క్షామదేవత ఈ ప్రాంతాన్ని పీల్చి పిప్పిచేస్తున్నదని తేటతెల మాతూంది. యే గ్రామంలో చూచినా, భుక్తయోగ్యంగాని ఒక ప్పుడు గంజికోసం, పిల్లలు వృద్ధులు యువతీ యువకులు - పైరెం గంజి కేంద్రాలవద్ద పడిగాపులుకాచి, ఆ కాస్త గంజితో నేతృప్తిపడుతున్నారు.

నేను చూచినదాన్ని బట్టి, అనేక మంది చెప్పినదాన్ని బట్టి, గ్రామసీమల్లో నివసిస్తున్న సామాన్య మానవుడు, క్షామదేవతో యింకా నిర్విరామ పోరాటాన్ని సాగిస్తు, ప్రత్యక్ష సరకబాధ నుండి బయటపడు మార్గాన్నీ అన్వేషిస్తున్నాడని చెప్పగలను.

స్వశక్తిపై ఆధారపడే యీ పోరాటం సాగిస్తున్నాడని చెప్పవచ్చు. ఈ పాడాతను, జీవనోపాధినిమిత్తం చేయడానికి పనిలేప్పు యింకేమీ అడగడం లేదు.

ఇంకేమాత్రము విలంబన లేకుండా సత్వర సమీప కార్యక్రమాలను ప్రారంభించి ప్రజలుస్థితి బాపవలసిన బాధ్యత పూర్తి గా ప్రభుత్వంపైనే ఉన్నది. క్షామనివారణ కార్యక్రమాలను ప్రయివేటు కంట్రాక్టర్లకు అప్పజెప్పకుండా, ప్రభుత్వమే స్వయంగా నిర్వహించాలి. అలాఅయితే పనివారలకు మంచికూలీ లభించగలిగే అవకాశం ఉ

హైద్రాబాదు శాసనసభ: రాజప్రముఖ్ ఆదేశం

హైదరాబాదు, మార్చి 9: సంస్థాన శాసనసభ ఈనెల 21-వ తేదీనాడు సమావేశం కావలసిందిగా రాజప్రముఖ్ నిజాంగారు ఆజ్ఞాపించారు పంపించారు.

తిరుమలై తిరుపతి దేవస్థానములు, తిరుపతి

టెండరు నోటీసు

తిరుమలై కొండలవద్ద టి. టి. దేవస్థానములకు అలాటు చేయబడిన వర్క్ మెంటు ఫారెస్టు కూపులు 952-58 సంవత్సరములనుకు (1-4-52 నుండి 31-3-58 వరకు) నిర్వహించుటకు సీలు వేసిన టెండరు 19-8-52 సా. 5 గం. వరకు దినపత్రికల సంతకందారులచే కోరబడుచున్నవి. టెండరు ఫారములు దినపత్రికల సంతకందారునుండి తెలిసికొనవచ్చును.

(సం) సి. అన్నారావు,
ఎగ్జిక్యూటివు ఆఫీసరు,
టి. టి. దేవస్థానములు, తిరుపతి.

నోటీసు

పశ్చిమ గోదావరి జిల్లా బోర్డు ఆఫీసు, ఏలూరు.

ప్రత్యేకించి మూలముగా తెలియజేయడమేమనగా, 1952-53 సంవత్సరమునకు పశ్చిమ గోదావరి జిల్లా బోర్డుకు అచ్చు పని చేయుటకు సీల్డు టెండర్లలో టెండర్లు 24-3-52 సాయంత్రం 5 గంటలకు తేదీ మధ్యాహ్నము 8 గంటలవరకు స్వీకరింపబడును.

వివరములకు పశ్చిమ గోదావరిజిల్లా బోర్డు ప్రెసిడెంటుగారికి దరఖాస్తు చేసుకొనవలెను. టెండరు ఫారము ఖరీదు రు. 4-0-0 లు.

(సం) ఐ. సత్యనారాయణరాజు,
For ప్రెసిడెంటు.

కోర్టు వేలం అమ్మకము

సిటీ సివిల్ కోర్టు, మద్రాసు.

ఇ. పి. నం. 1411 ఆఫ్ 1951.
దావా నం. ఓ.ఎస్. 1047 ఆఫ్ 1949.

వాది (డిక్రీ హోల్డరు)
కె. సత్యనారాయణ చెట్టి.

ప్రతివాదులు: (జడ్జిమెంటు డెటరు)
టి. సుబ్రహ్మణ్యం, టి. వల్లియమ్మాళ్.

ప్రత్యేకించి మూలముగా తెలియజేయునదేమనగా, 8-8-52 తేదీన హైకోర్టువారు చేసిన ఆర్డరు ప్రకారము కింద వివరించిన ఆస్తులలో నియమింపబడిన కమిషనరు గారి ఫీజు రు. 14-వ తేదీ శనివారం మధ్యాహ్నం 3 గంటలకు వి. టి. సుబ్రహ్మణ్యం, టి. వల్లియమ్మాళ్ యొక్క ఆస్తులు సుందరపాండ్యులో శ్రీ పెయ్యేటి సుబ్బారావుగారు పోస్టల్ అధికారులకు తేనిటివిందు యిచ్చారు.

(స్వ. వి.)

యస్. సి. శేఖర్,
అడ్వొకేటు కమిషనరు,
నం. 57, లా-చేంబర్సు,
హై కోర్టు, మద్రాసు.

DICTATOR Watches
Also Rememer
• MERCURY
• PILLARD
Sanghvi WATCH CO.
170, HORNBY RD. BOMBAY 1.



సూపర్ ఇండియా
ఎరుపు రింగును గమనించుడు

సంఘ సేవలో డిగ్రీ కోర్సు

ఏలూరులో పై జూలైనుంచి ప్రారంభించాలని ఆంధ్ర విశ్వవిద్యాలయ నిర్ణయం

విశాఖపట్నం, మార్చి 9: ఏలూరులో పై జూలైనుంచి సంఘసేవ (సోషల్ వర్కు)లో అభ్యాసం కలిగించే డిగ్రీ కోర్సు నొకదానిని నడపాలని ఆంధ్ర విశ్వవిద్యాలయ సిండికేట్ నిన్నటి సమావేశంలో నిశ్చయించింది. దక్షిణభారత విశ్వవిద్యాలయాలలో సంఘసేవా శాస్త్రంలో తిర్చీరు నిచ్చేందుకు యిదే తొలిసారి యిన్నిం. యాదృచ్ఛికమైనదిగా మూడవదయిన్నిం. మొట్టమొదట ఢిల్లీ విశ్వవిద్యాలయంలోనూ, తిరువాంకూరు విశ్వవిద్యాలయంలోనూ యీ మాదిరి కోర్సులు ఏర్పాటైవున్నాయి.

సంఘసేవాసమితి (ఏలూరు) కార్యదర్శి యేకా రంగయ్యగారి సూచనమేరకు ఆంధ్ర విశ్వవిద్యాలయ సిండికేట్ వారు లోగడ యీ విషయములో పరిశీలనలు జరిపేందుకుగాను నిపుణుల సంఘాన్ని ఒకదానిని ఏర్పాటు చేసింది. ఆ సంఘంవారు చేసిన సిఫార్సుల ననుసరించి యిప్పుడు సంఘసేవలో బి. ఎస్. డిగ్రీకోర్సు ఏలూరులో పై జూలైనుంచి ఆరంభించేయాలని సిండికేట్ నిర్ణయించింది. లోగడ పనిచేసిన నిపుణుల సంఘంలో డా॥ ఎం. కుమారప్ప, డా॥ ఎం. బి. మూర్తి (బొంబాయిలోని తాతా యిన్‌స్టిట్యూట్ ఆఫ్ సోషల్ సర్వీసెస్ యిలాకా), ప్రొఫెసర్ జగన్నాథం (ఆంధ్ర విశ్వవిద్యాలయం యిలాకా) గార్లు సభ్యులుగా వున్నారు.

విశ్వరాజ్య సమితియొక్క విద్యా వైజ్ఞానిక సంస్థవారు యీ కోర్సునకు కావలసిన గ్రంథాలయాన్ని విరాళ మిస్తుందని తెలియవచ్చింది. (స్వ. వి.)

గుడివాడలో కొత్తపోస్టాఫీసులు

పోస్టల్ యిన్‌స్పెక్టరు శ్రీ డి. సర్వాధికారిగారి అధ్యక్షతనుమ, మెయిల్ ఓవరు సీటు శ్రీ జి. సుబ్రహ్మణ్యంగారు ఈవారం గుడివాడ పట్టణములోని గౌరీ శంకరపురం సత్యనారాయణ పురములలోను, గుడివాడ తాలూకా, పెదపారుపూడి గ్రామములలోను బ్రాంచి ఆఫీసులు తెరిచారు. గౌరీ శంకర పురమునకు శ్రీ షేఖ్ జగన్నాథరావు, సత్యనారాయణ పురమునకు శ్రీ వి. అంజనేయులు, పెదపారుపూడి గ్రామమునకు శ్రీ మొవ్వవెంక టేశ్వరరావు గార్లను బ్రాంచి పోస్టుమాస్టర్లుగ నియమించారు. సందర్శనలో శ్రీ పెయ్యేటి సుబ్బారావుగారు పోస్టల్ అధికారులకు తేనిటివిందు యిచ్చారు.

(స్వ. వి.)

భద్రాచలంలో అగ్ని ప్రమాదం

భద్రాచలం, మార్చి 8: ఈ పట్టణంలో నిన్న మధ్యాహ్నం 2 గంటల వేళ ఆకస్మికముగా అగ్ని ప్రమాదం సంభవించినది. 2 యిండ్లు పూర్తిగా దగ్ధమైనది. ప్రక్కనున్న గవర్నమెంటువారి పొండుదొడ్డి, ఒక కాపౌంటరు యిల్లు, అగ్నికి ఆహుతి గాకుండా అతి ప్రయాసపై కాపాడబడినది. చాలావరకు పొండుదొడ్డి కమ్ములు కాలిపోయినవి.

స్థానిక సేవాశ్రమ కార్యకర్తలు వారు జి. వి. జగన్నాథాచారిగారి అధ్యక్షతనుమ అతిధైర్య సాహసములు ప్రదర్శించి గంటలు అర్పివేశారు. సాయంత్రం 4-30 గంటలకు గంటలు పూర్తిగా ఆరుపులోనికి వచ్చినవి. షుమారు రూ. 2,000 వరకు నష్టము అయినవని అంచనా. (స్వ. వి.)

బందరు కళాశాలలు: యూనివర్సిటీ కమీషన్ తనిఖీ

బందరు, మార్చి 8: ఆంధ్ర విశ్వవిద్యాలయానికి అనుబంధమైన కళాశాలల్లో విద్యార్థులసంఖ్యకు పరిమితి నిర్ణయించుచూ లోగడ సర్. యస్. రాధాకృష్ణన్‌గారు చేసిన సిఫార్సుల సందర్భమున, ఆంధ్ర విశ్వవిద్యాలయమువారిచే నియమించబడిన కమీషనరువారు, (మద్రాసు పబ్లికు ఇన్‌స్ట్రక్షన్ డైరక్టరు, డి. యస్. రెడ్డి, మద్రాసు ప్రెసిడెన్సీ కాలేజి ప్రొఫెసరు ఈ వారు, వాల్తేరులోని విశ్వవిద్యాలయము కళాశాలనుండి ప్రొఫెసర్లు వి. వి. దాసు, యస్. మీనాక్షి, సుందరంగార్లు) నిన్న బందరు వచ్చి హిందూ కాలేజి, నేషనల్ కాలేజీని తనిఖీ చేశారు. (స్వ. వి.)

టేకుమల్లులో హత్య

నూర్యాపేట, మార్చి 7: ఈ తాలూకాకు చెందిన టేకుమల్లు గ్రామంలో ఎవరో ఒక గొల్లవ్యక్తిని దెబ్బలుకొట్టి చంపినట్లు తెలుస్తున్నది. ఆ శవాన్ని ఇక్కడికి తీసుకొనివచ్చి డాక్టరుపరీక్ష చేయించారు. ఈ హత్య చేసినది ఎవరో ఇంకా తెలియరాలేదు.

హరిజనుల సమష్టివ్యవసాయం

స్థానిక హరిజనులు, 20 మందికలసి సమష్టి వ్యవసాయం గావిస్తున్నారు. ఇందుకు జారాయణ రెడ్డిగారు, అధ్వర్యం వహిస్తూ 8 ఎకరాలభూములు, హరిజనులకు, నేద్యంకై ఇచ్చారని తెలుస్తున్నది.

మద్రాసు లెజిస్లేటివ్ కౌన్సిల్

గ్రంథాలయాలకు ప్రాతినిధ్యం కావాలని విజ్ఞప్తి

మద్రాసు రాష్ట్ర ఎగువ శాసనసభ (లెజిస్లేటివ్ కౌన్సిల్) కు పట్టభద్రులు ఉపాధ్యాయులు స్థానిక సంస్థలు తమ తమ ప్రతినిధులను ఎన్నుకొనుటకు అవకాశము కల్పింపబడినది కాని, గ్రంథాలయాలకు సయోజన విద్యా సంస్థలకు స్థానము లేకుండా చేయబడినది కాబట్టి, గ్రంథాలయాల అభివృద్ధికి సయోజన విద్యావ్యాప్తికి ప్రత్యేకముగా కృషి సలుపు ఒకరిద్దరు కౌన్సిలులో ఉండుట వాంఛనీయము" అని ఆంధ్రదేశ గ్రంథాలయ సంఘ కార్యదర్శి పొనుగుపాటి నాగభూషణంగారు ప్రాస్తున్నారు.

అసెంబ్లీ సభ్యుల పక్షాన యున్న కొనబడు సభ్యులలో, ఆయాపార్టీల వారి విషయమై శ్రద్ధవహించవచ్చును. గవర్నరుగారు నియమించు సభ్యులలో గూడా యిట్టి వారి నెంచుటకు అవకాశమున్నది. ఆంధ్రదేశ గ్రంథాలయ సంఘాధ్యక్షులు అఖిలభారత దక్షిణభారత సయోజన విద్యాసంఘముల ఉపాధ్యక్షులు సయోజనవిద్యా గౌరవ అర్గనైజరు అగు గాడిచర్ల హరిసర్వోత్తమరావుగారు ఎగువ శాసనసభ్యులగుటకు గాను గ్రంథాలయాభిమానులు, సయోజన విద్యా ప్రియులు కృషి సలుపవలెనని నాగభూషణంగారు కోరుతున్నారు.

టెలిఫోన్ పరికరాల బదలాయింపు

ఫిర్యాదులకు తంతి తపాలాల డైరెక్టరు సమాధానం

హైదరాబాదు, మార్చి 8: 86 లక్షల రూ.లు ఖర్చుపెట్టి హైదరాబాదు ప్రభుత్వంవారు కొన్నటువంటి టెలిఫోను పరికరాల బదలాయింపుపట్ల ప్రతిఘటనగా హైదరాబాదు ఛేంబర్ ఆఫ్ కామర్సువారు చేసుకొన్న ఫిర్యాదుకు సమాధానమిస్తూ, పెట్టడానికి కట్టడాలు లేని కారణాన టెలిఫోను పరికరాలు బదలాయింపబడుతున్నవనీ, కనీసం ఇంకొక సంవత్సరంవరకూ ఆ కట్టడాలు పూర్తియవుతయన్న భరవసాకూడ లేదనీ, కట్టడాలు పూర్తికాగానే ఆ పరికరాలను తిరిగి హైదరాబాదుకు పంపించేస్తారని ఢిల్లీ ప్రభుత్వపు టెలిఫోన్ల డైరెక్టరు చెప్పారు.

ఈ సంగతిని బట్టిచూస్తూ ఛేంబరు అధ్యక్షుడు లక్ష్మీచంద్ చెల్లానీగారు పత్రికా ప్రతినిధుల సమావేశంలో ఇలా చెప్పారు: "కట్టడాలు పూర్తికావడానికి ఇంకా సంవత్సరమైనా పడుతుందనడం శుద్ధ పొరపాటు. ఈ జాబితాల్లో అని తిప్పక సిద్ధమవుతాయని అతి విశ్వసనీయులవల్ల వాకు తెలిసింది. ఇప్పటికే టెలిఫోన్ కనెక్షన్ కోసమని 1500 దరఖాస్తులు వచ్చివున్నాయి. ఇంకా ఎంతలేదన్నా మరి 5 వేల దరఖాస్తులు వచ్చే సూచనలున్నాయి. పరికరాలు గనక ఇప్పుడు ఇక్కడినుంచి తిర్లిపోతే చాలా కష్టమవుతుంది.

హైదరాబాదు వార్తలు

హైదరాబాదు ఆర్థికమంత్రి పదవి నుంచి విరమించుకొన్న సి. వి. యస్. రావుగారు ఈ 8-వ తేదీనాడు విమానంలో బెంగుళూరుకు పయనమైవెళ్లారు. శ్రీ యం. కె. వెల్లోడీ, డాక్టరు మేల్కోటే ప్రభృతులైన అధికార, అనధికార ప్రముఖులు చాలామంది విమానాశ్రయంవద్ద భారద్వాజయంతో ఆయనను సాగనంపారు.

కర్నూలు, బాంబేకు, రాయచూరు జిల్లాలయందు గత నెలలో దాదాపు 8 వేల ఎకరాల భూమి కొత్తగా సాగుకిందికి తేబడినట్లు అధికప్రకటన వెలువడింది.

సంస్థానంలోని పరిశ్రమలకు ప్రజాప్రభుత్వం నెలకొన్న సంబరసూచకంగా హైదరాబాదు ప్రభుత్వంవారు చాలామంది ఖైదీలను క్షమేణా వదలివేయుచున్నారు. ఈ 8-వ తేదీనాటికి సుమారు 800 మంది విడుదలపొందారు.

14-వ తేదీనాడు ఢిల్లీలో జరుగనున్న గవర్నర్లూ, రాజప్రముఖుల సభకు హాజరగుటకై హైదరాబాదు నిజాముగారు 18-వ తేదీనాడే ప్రత్యేకంగా తమకై ఏర్పాటుచేయబడిన ఘనవిమానంలో ఢిల్లీకి వస్తారు. ఆ విమానం బొంబాయినుంచి 18-వ తేదీనాడు ఇక్కడికి వస్తుంది.

విమాన ప్రయాణం నిరభ్యంతరంగా సాగించవచ్చునని నిజాముగారికి అయన వైద్యులు అర్హతాపత్రం కూడా ఇచ్చారు.

25 ఏండ్లుగా సెలవుపెట్టి యెరుగని బడిపంతులు

హైదరాబాదు, మార్చి 8: తన 25 ఏండ్ల దీర్ఘసేవాకాలంలోనూ ఒక్కరోజన్నా సెలవుపెట్టి యెరుగని ఒక స్థానిక పాఠశాల పంతులుకు, విధి విధాయకంమీద ఆయనకుగల ఆసక్తికై, మంచి బహుమతి యిచ్చి గౌరవించారు.

ఆ బడిపంతులు పేరు రహీం. "సంఘ సమాజాలకన్నా నాకు వృత్తి ధర్మబాధ్యతయే మహాగొప్ప" అని ఆయన అభిప్రాయం.

స్టేట్ కౌన్సిలుకు కాంగ్రెస్ అభ్యర్థులు

కేంద్ర కాంగ్రెస్ ఎన్నికల సంఘం ప్రచురించిన జాబితా

న్యూఢిల్లీ, మార్చి 9: కౌన్సిల్ ఆఫ్ స్టేట్స్‌కు ఆయా రాష్ట్రాలనుంచి ఈ దిగువ వారిని కాంగ్రెస్ అభ్యర్థులుగా నిర్ణయించినట్లు కేంద్ర కాంగ్రెస్ ఎన్నికల సంఘంవారు ప్రకటించారు.

ఈ జాబితాలో 131 పేర్లున్నాయి. ఇంకా ఉత్తర ప్రదేశ్ నుంచి రఫీ గురిని, అస్సాంనుంచి 4 గురిని, బెంగాల్, ఒరిస్సా, కేరళ, ఢిల్లీలనుంచి ఒక్కొక్కరిని నిర్ణయించవలసి వున్నది. ఆ పేర్లు దరిమిలా ప్రకటిస్తారు.

మద్రాస్: డాక్టర్ భోగరాజు పట్టాభి సీతారామయ్య, కోటంరాజు రామారావు, శివలెంక శంభుప్రసాద్, ఎన్. గోపాలస్వామి అయ్యంగార్, ఎన్. సంకర్‌ట్రామన్, సి. పి. సుబ్బయ్య, పదావంద్, హెగ్డే, వి. ఎం. ఒబేదుల్లా, ఎం. కె. బియుబానీ, మోనా హెన్స్‌మన్.

హైద్రాబాద్: కుమారి పద్మజా నాయుడు, ఎస్. వెన్నారెడ్డి, డా॥ టి. ఎస్. మూర్తి, ఎస్. కె. కె. రావు, ఉస్మాన్ సుహాని, డి. డి. ఇబాలియా.

మైసూరు: బి. పి. బసప్ప శెట్టి, ఎం. శేంకరయ్య, ఎస్. వి. కృష్ణమూర్తి రావు, బసలింగప్ప (హరిజన), మహమ్మద్ వలియుల్లా.

తిరువాన్కూరు కొచ్చిన్: కె. పి. మాధవన్ నాయర్, ఎస్. చత్తినాథ కరయులర్.

ఒరిస్సా: జగన్నాథదాస్, బి. కె. దాస్, కుమారిశైల బులిదాస్, సుందర్ మొహంతీ మాజీ.

ప. బెంగాల్: ఎస్. పి. రాయ్, ఇంద్రధామణ బీడ్, కమాల్‌కృష్ణ ముఖర్జీ, సి. సి. బిశ్వాస్, మౌల్వీ నౌషర్ అలీ, సురేశచంద్ర ముజుందార్, శ్రీమతి మాయాదేవీ బెట్రీ, రాజ్ పుట్ సింగ్ దుగార్.

అస్సాం: మౌలానా మహమ్మద్ తయ్యబుల్లా.

బీహార్: రాం బహదూర్ సిన్హా, శ్రీ నారాయణ మెహతా, కాజీ అహమ్మద్ హుస్సేన్, రాం గోపాల్ అగర్వాల్, రాంధారిసింగ్ దివ్కర్, ఖ్వాజా ఇనయతుల్లా, బ్రిజ్ కిషోర్ ప్రసాద్ సిన్హా, కిషోర్ రామ్ (హరిజన) బి. గోపాల్, తజమల్ హుసేన్, పూర్ణచంద్రమిశ్ర, కైలాస్ బహారీలాల్, ఆర్. ప్రసాద్ నారాయణ సిన్హా, జాఫీర్ ఇమామ్, మాషర్ ఇమామ్, శ్రీమతి లక్ష్మి, ఎస్. మెనాన్.

ఉత్తర ప్రదేశ్: [illegible] అక్బర్ హుస్సేన్, రామ చంద్ర [illegible] అంబేద్కర్, శాకుర్ దాస్, ఎ. ధర్మదాస్ శ్రీమతి షరాజ్ పతి సెహగల్, మహమ్మద్ మియా ఫరూకీ, జావేల్ సింగ్, బ్రిజ్ బిహారీశర్మ, తారేశ్వర్ పాండే కేవల్రాం భాటియా, గోపీనాథ్ సింగ్ సుమంత్ ప్రసాద్ జైన్, లక్ష్మీపత్ సెనిత్రి, బి. కె. ముఖర్జీ, జస్వంత్ సింగ్, నవాబ్ అహమ్మద్ సయ్యద్ ఖాన్ (చత్తోరీ) విద్యా జాతి స్వతి, బేగం అజీజ్ రసూల్, జస్వంత్ రాయ్ కపూర్, శ్రీమతి చంద్రావతిలఖంపాల్ హర్ ప్రసాద్ పక్సేనా, శ్యాంసుందర్ నారాయణ్.

మధ్యభారత్ ప్రదేశ్: చిరంజీలాల్.

అజ్మీర్: రాయ్‌బహదూర్ నన్ రాజ్. కుకుందులాల్ పురి, నిహాల్ సింగ్ సంధారి, చమన్‌లాల్, డా॥ అనుప్ సింగ్, దర్బక్ సింగ్, ఫెరుమల్, కిషోరిలాల్ శేఠి.

పెప్సు: జగన్నాథ్, సర్దార్ కర్తార్ సింగ్.

రాజస్థాన్: శ్రీమతి శారదా భార్గవా, స్వామి శేషానంద్, కాలూలాల్ శ్రీమతి, బర్కతుల్లా ఖాన్, రామ చంద్ర ఉపాధ్యాయ.

మధ్యప్రదేశ్: డా॥ సీతాపరమానంద్, డా. రఘువీర, ఎం. ఆర్. ముంజందార్, భాను ప్రకాశ్ సింగ్ డాక్టర్ రఘునాథ్ ప్రసాదు దుబే, డాక్టర్ పబ్బ్లు. ఎస్. బర్లింగె, సయిఉల్లాఖాన్. జి. ఎం. ధవారి, గోపాల్ దాస్ వి. మెహతా, ఆర్. ఎం. దేశముఖ్, సుబేదార్ అగర్వాట్.

భోపాల్: బైరాన్ ప్రసాద్.

మధ్యభారత్: వి. ఎస్. సర్వతే, టి. డి. పుస్తకే, శ్రీకృష్ణకాంత్ వ్యాస్, కన్నయ్యలాల్ వైద్య, డాక్టరు రఘువీర సింగ్.

వింధ్యప్రదేశ్: కాజిన్ అబదీన్ ప్రతాప్ సింగ్, బనార్సీదాసు చతుర్వేది, గుల్జార్ అహమద్.

కచ్చి: ప్రేమ్జీ భగవాన్జీఠాకర్.

బొంబాయి: ఎస్. కె. పాటిల్, కైకుబాద్ హోతీ, భోగీలాల్ ఎం. షా, అర్జరాజీ అమీజీ జస్టన్‌వాలా.

బొంబాయి: వి. జి. ఖేర్, డాక్టర్ ఎం. డి. డి. గిల్డర్, ఆర్. ఆర్. దివాకర్, అబీదలీ జాఫర్ భాయ్, టి. ఆర్. దేవ్‌గిరికర్, డి. దేవీచందన్ నారాయణ్, డి. రావుపాటిల్. మిసెస్ వైలెట్ ఆల్వా, శ్రీమతి లీలావతి మున్షి, మణిలాల్ షా, బి. ఎం. గుప్తే, చందూలాల్, పి. పరిఖ్. లాల్ చంద్ హీరాచంద్, సోమ్నాథ్ దవే, శ్రీ యం. సి. ప్రసాద్ జైన్.

ప్రజాపార్టీ తరపున ప్రకాశంగారు మాత్రమే పోటీ

మద్రాసు, మార్చి 10: కౌన్సిల్ ఆఫ్ స్టేట్స్, మద్రాసు లెజిస్లేటివ్ కౌన్సిల్ సభ్యత్వాలకు కిసాన్ మజ్దూర్ ప్రజాపార్టీ తరపున ఎందరివి. ఎన్నికలకు నిలబెట్టాలో నిర్ణయించేందుకు ఏర్పడిన పునఃసంఘంవారు మద్రాసు లెజిస్లేటివ్ కౌన్సిల్‌లో ఒక్క స్థానానికిమాత్రం తమ పార్టీవారు అభ్యర్థిని నిలబెట్టాలనీ, ఆ అభ్యర్థి శ్రీటి. ప్రకాశం పంతులుగారే వుండాలని నిర్ణయించారు. మిగిలిన స్థానాలకు తమ పార్టీ సభ్యులు వారివారికి యిష్టమైనవారికి ఓటు చేయవచ్చును.

అమ్మకపు పన్ను విధింపు

రాష్ట్రీయ ప్రభుత్వాలకు సలహా

న్యూఢిల్లీ, మార్చి 6: భారతి రాజ్యాంగ విధానం 286 సూత్రం భావమును, అనగా రాష్ట్రీ ప్రభుత్వాలు అమ్మకం పన్ను విధించడానికి కొన్ని హద్దులు విధించుతున్న సూత్రం భావాన్ని భారతిప్రభుత్వం వారు పరిశీలించి రాష్ట్రీయ ప్రభుత్వాలకు వివరంగా సలహా ఇచ్చారని ఆర్థికశాఖ ప్రకటన ఒకటి తెలుపుతున్నది.

'వార్తా పత్రికలు మినహా తిక్కన వస్తువుల క్రయవిక్రయాలపై పన్నులు విధించే అధికారం రాష్ట్రీయ ప్రభుత్వాలది. ఈ పన్నులు రాజ్యాంగవిధానానికి అనుబంధమైన 7 వ షెడ్యూలులో 'రాష్ట్రాలు విధించదగిన పన్నుల జాబితాలో' చేర్చబడినాయి. ఈ కారణంచేత అమ్మకం పన్నుకు సంబంధించిన విజ్ఞాపనల నన్నిటిని, 286 సూత్రం వ్యాఖ్యానానికి సంబంధించిన వాటిని గూడ ఆయా రాష్ట్రీయప్రభుత్వాలకు పంపాలి' అని ఆర్థికశాఖ ప్రకటన తెలుపుతున్నది.

'బ్లిట్జ్' పత్రిక ఉద్యోగిపై అరెస్టు వారంటు

లక్నో, మార్చి 9; బొంబాయి నుంచి వెలువడే 'బ్లిట్జ్' వారపత్రికకు చెందిన హోమీదస్తూర్ మిస్త్రీని అరెస్టు చేసే నిమిత్తం వారంటు తీసుకొని ఉత్తరప్రదేశ్ సి. ఐ. డి. శాఖలోని ఒక సీనియర్ ఇన్‌స్పెక్టర్ నిన్న బొంబాయి వెళ్ళినట్లు తెలిసింది. ఉత్తరప్రదేశ్ శాసనసభ స్పీకరు నిష్పాక్షికతకు అవజ్ఞత కలిగించే ఒక వార్తను మిస్త్రీ 'బ్లిట్జ్'లో ప్రచురించాడనీ, అది హక్కుల దుర్వినియోగ పర్యవసానమనీ, కనుక ఈ ఆరోపణకు సమాధానమిచ్చేందుకు మిస్త్రీని శాసనసభ ఎదుటికి తీసుకురావాలనీ శాసనసభ వారు తీర్మానించి వున్నారు. తదనుసారం ఈ వారంటు జారీ అయింది. శాసనసభ హక్కుల కమిటీ మిస్త్రీ చర్య ఆక్షేపణీయమని నిర్ధరించివున్నది.

వారంటుతో బొంబాయి వెళ్ళిన ఇన్‌స్పెక్టరు, స్పీకరు వద్దనుంచి బొంబాయి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికీ, పోలీసు కమిషనరుకూ ఉత్తరాలు కూడా తీసుకు వెళ్ళినట్లు తెలిసింది.

చర్చిల్ జీవితాశయం

న్యూయార్కు, మార్చి 8: సంవత్సరం సంవత్సరన్నరలో గా స్టాలిన్‌తో ఎలాగైనా ఒడంబడిక సాధించి అతర్వాతి యితర జాతీయులనుంచి విరమింపుకూలాలని చర్చిల్ ఉద్దేశిస్తున్నట్లు, తాను కన్వసించిన తర్వాత ఆంథోనీ ఈడెన్‌ను తన స్థానానికి ప్రధానమంత్రిని చేయాలని ఆయన అభిప్రాయం అయివున్నట్లు న్యూస్ వీక్ వ్రాసింది. ఎస్. పి. ఎస్.

ఆఫ్ఘనిస్థాన్‌లో పాకిస్థాన్ రాయబారి

కరాచీ, మార్చి 8: పాకిస్థాన్ సంస్థానశాఖ కార్యదర్శి కర్నల్ ఎ. ఎస్. బి. షాను ఆఫ్ఘనిస్థాన్‌లో రాయబారిగా నియమించినట్లు 'సివిల్ మిలిటరీ గజెట్' పత్రిక ప్రకటించింది.

సోషలిస్టుపార్టీ మహాసభ

మదరాసు, మార్చి 7: సోషలిస్టు పార్టీ ప్రత్యేక మహాసభ ఏప్రియల్ 20 నుండి 24 వరకు మధ్య ప్రదేశ్‌లో జరుగుతుంది. ఈ సభకు దేశం నలుమూలలనుండి ప్రతినిధులు హాజరై జనరల్ పాలసీనూర్చి చర్చిస్తారు. మధ్యప్రదేశ్ సోషలిస్టు పార్టీ మహాసభ ఎక్కడ జరిగేది నిర్ణయిస్తారు.

శాసనసభా కార్యదర్శి నియామకంపై విమర్శ

మద్రాసు, మార్చి 9: తెన్నేటి విశ్వనాథంగారు మద్రాసు శాసనసభా కార్యదర్శినియామకాన్ని గూర్చిమదరాసు ప్రభుత్వం ప్రదర్శించిన తొందరను విమర్శిస్తూ గత 8 నెలలుగానింపని ఖాళీని కొత్తి ప్రభుత్వం వచ్చేలోపల భర్తీచేయ్యాల్సిన అత్రం వింతగా ఉన్నదన్నారు. ఒకసారి దరఖాస్తులు వచ్చినప్పుడు నియామకం జరగనప్పుడు, మళ్లీ పాతదరఖాస్తులనుంచే ఉద్యోగిని సర్వీసెస్ కమిషను సిఫార్సు చెయ్యడం సరిగాదనీ, కొత్తగా దరఖాస్తులు పిలచి ఉండవలసిందనీ అన్నారు.

ఉద్యోగ వార్తలు

మద్రాసు, మార్చి 8: తూర్పుగోదావరిజిల్లా తహసీల్దారు ఎస్. భవరాజుగారిని ఉత్తరార్కాటు స్పెషల్ డిప్టీ కలెక్టరుగా నియమించారు. వి. వీరభద్రరావుగారిని పెలవుమీద రాగానే పశ్చిమగోదావరి (కొవ్వూరు) జనరల్ డ్యూటీకి నియమించారు. పశ్చిమగోదావరి కొవ్వూరునుంచి పి. వి. రత్నంగారిని నెల్లూరు (కావలి)కి ఎస్. పి. అంథోనీ గారి స్థానే మార్చారు.

క్రీడా రంగం

దక్షిణభారత టెన్నిస్: డబుల్స్ ఫైనల్ ఫలితం

బందరుపట్నం, మార్చి 9: దక్షిణ భారత టెన్నిస్ ఛాంపియన్ షిప్ పోటీలలో నేడు డబుల్స్ ఫైనల్ జరిగింది. పి. ఎల్. నారాయణరావు-ఎస్. రామారావు గార్లు 6-8, 4-6, 6-1, 6-8 తో ఎస్. భుజంగరావు-పి. హరిమోహన్ గార్లపై గెలిచారు.

మొన్న పాయంకాలము నిన్న ఉదయము జరిగిన పోటీల ఫలితాలు:—

సింగిల్సు సెమిఫైనల్సు: ఏ. ఇ. ఓలెన్ యం. బాలచంద్రరావుపై 6-2, 6-0 తోను, పి. యల్. నారాయణరావు ఆర్. సి. శ్రీహరి 6-0, 6-1 సెట్లతోనూ గెలిచారు.

డబుల్సు: పి. యస్. రంగనాయకులు, పార్టనర్, యం. ఇస్సాని పార్టనర్‌ను 4-6, 6-8, 6-4 సెట్లతోనూ, పి. యల్. నారాయణరావు పార్టనర్ పి. యం. నాయకు పార్టనర్‌ను 6-2, 6-3 సెట్లతో ఓడించారు.

మద్రాస్ హార్డుకోర్టు టెన్నిస్ పోటీలు

మద్రాసు, మార్చి 10: ప్రెసిడెన్సీ హార్డుకోర్టు టెన్నిస్ పోటీలలో నిన్న ఈ దిగువ ఆటలు జరిగినవి:

జూనియర్ సింగిల్సు: అక్బర్ ఖలీలీ పి. ఆర్. శేషాద్రిని 7-5, 6-1తోనూ; ఆర్. కృష్ణన్, ఆనంద్‌ను 6-0, 6-1 తోనూ ఓడించారు.

పురుషుల సింగిల్సు: టి. కె. రామనాథన్ 6-2, 6-4 తో అల్లాడి రామకృష్ణపై గెలిచారు.

స్త్రీల సింగిల్సు: కుమారి సుశీల 6-2 6-2 తో శ్రీమతి రాధను ఓడించారు.

వసంత్ అఖిల భారత టెన్నిస్ పోటీలు

హైదరాబాద్, మార్చి 9: వసంత్ అఖిల భారత టెన్నిస్ పోటీలలో నేడు ఈ దిగువ ఆటలు జరిగాయి:

పురుషులు సింగిల్స్: కపానీపతి 6-2, 6-1 తో మహాజన్‌నూ; 6-1, 6-1తో నరసింహారావునూ ఓడించారు.

పురుషుల డబుల్స్: ఘాన్ మహమ్మద్-అసిఫ్‌కద్రి 6-4, 6-2 తో సత్యనారాయణ-నరసింహారావులను ఓడించారు. వకీల్-ఇందర్ స్వరూప్ 6-2, 10-12, 6-0తో వెంకట్రావు, మోహన్ రావులను ఓడించారు.

మిక్స్‌డ్ డబుల్స్: కపానీపతి-మిసెస్ బుర్గుయార్ ఖాన్ 6-4, 6-4 తో ఛర్దుండాలీఖాన్ - కుమారి గణేశ రావులను ఓడించారు.

ఉత్తరభారత్ టెన్నిస్

న్యూఢిల్లీ, మార్చి 9: ఉత్తర భారత్ టెన్నిస్ పోటీలలో ఇంగ్లీషు ఆటగాడు ఆంథోనీమోత్రాం ఇండియా ఆటగాళ్ళలో మొదటి స్థానం వహించివున్న నరేష్ కుమార్‌ని ఓడించి సింగిల్స్ ఫైనల్ బహుమతిపొందారు.

డబుల్స్ ఫైనల్‌లో వరేంద్రనాథ్-సుమంత్ మిశ్రాలు దిలీప్‌బోస్ నరేష్ కుమార్‌లపై గెలుపొందారు.

స్కోరు వివరం:

పురుషుల సింగిల్స్ ఫైనల్: ఎ. జె. మోత్రాం 7-5, 2-6, 6-4, 6-2 తో నరేష్ కుమార్ పై గెలుపొందారు.

పురుషుల డబుల్స్ ఫైనల్: వరేంద్రనాథ్ - సుమంత్ మిశ్రాలు 7-5, 2-6, 4-6, 6-3, 7-5 తో దిలీప్‌బోస్ నరేష్ కుమార్‌లపై గెలుపొందారు.

మిక్స్‌డ్ డబుల్స్ సెమిఫైనల్: మిసెస్ డి. మైకెలాఫ్ - దిలీప్‌బోస్ 4-6, 6-4, 7-5 తో కుమారి యు. ధాపర్ - సుమంత్ మిశ్రాలను ఓడించారు.

జాతీయ హాకీ పోటీలు

కలకత్తా, మార్చి 9: రంగస్వామి కప్పు పొందుటకై జరిగే జాతీయ హాకీ పోటీలు నేటి మధ్యాహ్నం ప్రారంభమైనాయి.

మైసూరు, మధ్యప్రదేశ్, ఉత్తర ప్రదేశ్, హైదరాబాదు, భోపాల్, సర్వీసెస్, బెంగాల్, రాజపుటానా, జట్టులు నేటి 4 మ్యాచ్‌లలో పాల్గొన్నాయి. వీటిలో మధ్యప్రదేశ్, మైసూరును 2-1 గోలుల

పైకప్పు కడ్డీలు

పర్మిట్లు లేకుండ పైకప్పు కడ్డీలు 5/8", 1/2", 3/8", 1/4" డయామీటరు సైజులలో సప్లయి చేయబడును. వాడుక దారులు వ్రాయండి. మూసీన్, రాయపురం, మద్రాసు.

హైదేసుడి పాస్టు మెంటు చిట్ టెండరు నోటీసు

కృష్ణా జిల్లాలోనున్న "మదరాసు హైదరాబాదురోడ్డు మైలు 89/5—354' నుండి 41/0—115' వరకూ" నీ మెంటు కాంక్రీటు చేయుపని నిమిత్తం సీలు వేసిన టెండర్లు సూపరింటెండింగ యింజనీరు హైదేసు కాకినాడవారి చే 8-4-52 తేదీ సాయంత్రం 8 గంటల (I. S. T.) వరకూ వారి ఆఫీసులో తీసుకొనబడును. ఆ రోజు సాయం. 8-15 నిముషాలకు (I.S.T.) టెండర్లు తెరువబడును.

3. టెండరు తాలూకు వివరములు, ప్లానులు, షెడ్యూళ్లు తత్సంబంధమైన యితర డాక్యుమెంట్లు ప్రతి ఒక్క శెట్టుకు ఖరీదు రూ 20-0-0. మరియు సేల్సుటాక్సు రూ. 0-5-0 (తిరిగి వాపసు యివ్వబడదు) చొప్పున 11-8-52 తేదీనుండి 31-3-52 తేదీ వరకూ ఆఫీసు పనిచేయు కాలములలో సొమ్ము చెల్లించిన చలానాతో దరఖాస్తుమీద కాకినాడ హైదేసు సూపరింటెండింగ యింజనీరువారి ఆఫీసునే నేజరువారివద్ద పొందవచ్చును.

8. టెండరుతో ప్రథమ దరావత్తు సొమ్ము రూ. 2000/- చెల్లించిన చలానాయున్నూ టెండరుతోటేసు మూడవ పేరాలో నుదహరించిన యిన్‌కమ్ టాక్సు సర్టిఫికెట్టుయున్నూ ముఖ్యముగా జతపర్చవలెను.

యమ్. యన్. కానుత్,
సూపరింటెండింగుయింజనీరు హైదేసు.
26-2-52, కాకినాడ.

దక్షిణ రైల్వే

బెంగుళూరు కంటోన్మెంటు బెంగుళూరు సిటీలలో ఇండ్లకు నీరు తుల డెలివరీ, రవాణా సర్వీసు బు.

రోడ్డు రవాణాలో అనుభవముండి, అందుకు అవసరమైన పరికరములు కలిగియున్న సంస్థలనుండి టెండర్లు, దిగువ సర్వీసులు నిర్వహించుటకు కోరబడుచున్నవి.

(1) బెంగుళూరు కంటోన్మెంటు స్టేషనుకు చేరిన పార్శెల్సు, గుడ్సు ఇండ్లవద్ద డెలివరీచేయుట
(2) సదరన్ రైల్వే పార్శెల్సు, గుడ్సు సర్వీసులతో కలిపి, బెంగుళూరు కంటోన్మెంటు మార్కెట్ బుకింగు ఆఫీసునుండి బెంగుళూరు కంటోన్మెంటు బెంగుళూరు సిటీ స్టేషనులకు పార్శెల్సు ఇండ్లవద్ద డెలివరీ చేయుట.
(3) బెంగుళూరు సిటీ మార్కెట్ బుకింగు ఆఫీసునుండి, బెంగుళూరుపేట బుకింగు ఆఫీసునుండి బెంగుళూరు సిటీ స్టేషనుకు పార్శెల్సు మోసికొనిపోవుట.

2. ఎన్నుకొన్న కంట్రాక్టరు 1-5-1952 తేదీనుండి వివిధ సర్వీసులను ప్రారంభించి పని చేయుటకు సిద్ధపడి వుండవలెను.

3. నిర్వహింపవలసిన సర్వీసుల పూర్తి వివరములు, నిర్వర్తింపవలసిన సాధారణ షరతులు, దరఖాస్తు ఫారము పెట్టు 1-8 రు. 10/- ల వంతున (ఈ సొమ్ము వాపసు చేయబడదు) చెల్లించి మద్రాసు 3, సదరన్ రైల్వే, చీఫ్ కమర్షియల్ సూపరింటెండెంటు నుండి పొందవచ్చును. డిపాజిటు క్రింద రు. 1,000/- లు ఈ రైల్వే పే-మాస్టర్ అండ్ కాషియరుకు చెల్లించి సదరు రశీదున్ను, దరఖాస్తు ఫారముతో జతపరిచిన ఫారములో ఇన్‌కంటాక్సు క్లియరెన్సు సర్టిఫికెట్టున్ను టెండరుతో కలిపి పంపవలెను. సదరన్ రైల్వే జనరల్ మేనేజరుగారిచే కంట్రాక్టరు సెలెక్టు చేయబడును. వారి నిర్ణయమే ఖాయమైనదగా వుండును. గెలుపొందని టెండరర్లు డిపాజిటు వాపసుచేయబడి గెలుపొందిన టెండరరు డిపాజిటు అతడు వ్రాసి యివ్వవలసిన అగ్రిమెంటు పత్రకముగా నిర్వహించుటకు డిపాజిట్టుక్రింద వుంచుకొనబడును.

4. ఎట్టి కారణములను తెలియపరచకుండనే టెండర్లలో దేని నైనను నిరాకరించుటకు రైల్వే వారికి అధికారము కలదు.

5. టెండర్లు సీలుచేసిన కవర్లలో పంపవలెను. టెండరుమీద "బెంగుళూరు కంటోన్మెంటు, బెంగుళూరు సిటీలలో డెలివరీ సర్వీసులకు టెండరు" అని సూపర్‌స్క్రయిబ్ చేసి, 31-8-52 తేది సోమవారము లోగా మద్రాసు 3, సదరన్ రైల్వే చీఫ్ కమర్షియల్ సూపరింటెండెంటు గారికి చేరులాగున పంపవలెను. ఈ నోటీసు తిరుగువాటు చేసు టెండర్లున్ను, డిపాజిటు రశీదు, ఇన్‌కంటాక్సు క్లియరెన్సు సర్టిఫికెటు జతపరిచి పంపని టెండర్లున్ను విచారింపబడవు.

చీఫ్ కమర్షియల్ సూపరింటెండెంటు
4-3-52. మద్రాసు 3

Edited, Printed & Published by S. Sambhu Prasad at the Andhra Patrika Press, No. 7 Thambu Chetty Street, Madras.

'నూలు పంపిణీకి రేషన్ పద్ధతి పెట్టాలి'

చేనేతవస్త్ర వ్యాపారసంఘ అధ్యక్షుని సూచన

మద్రాసు, మార్చి 9: చెన్నరాజ్యంలో నూలుపంపిణీ నిర్బంధ రేషనుపద్ధతి అమలుచేయ్యాలనీ, చేనేతబట్టల ఎగుమతి సుంకాన్ని తగ్గించాలనీ, చెన్నరాష్ట్ర చేనేతబట్టల సంఘ అధ్యక్షులు ఎం. ఎస్. ఎ. మజీద్ గారి అధ్యక్షతను ఆర్డినెన్సు విధి 65 కెం. ఇంటిలో జరిగిన సభలో ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తూ తీర్మానించబడ్డది.

సంయుక్త కార్యదర్శి ఎం. ఎస్. ఎ. రహీంగారు వార్షిక నివేదికను సమర్పిస్తే మద్రాసు మిగులురాష్ట్రమైనా, 28,000 జేబీ నూలు అవసరం ఉన్నా 22,000 జేబీ సరఫరా అవుతున్నాయనీ, ప్రజలు కోరే నూలు రకాలే సప్లయి చెయ్యాలనీ, చేనేతబట్ట ఉత్పత్తికి ఒక ప్రమాణం ఏర్పరచాలనీ కోరారు.

అబ్దుల్ మజీద్ గారు ధరలు పడిపోవడం వర్తకులకు సంతోషకారణం గానదనీ దేశ ఆర్థిక వ్యవస్థకు ఇది ఏ విధంగా దెబ్బతీసులుతుందో చూడాలనీ అన్నారు. నూలుకన్న బట్టలు విదేశాలకు ఎగుమతి చేయించడం మంచిదనీ, బట్టలు ఎగుమతిచేస్తే చేనేతవారికి బాగా పనిదొరుకుతుందనీ అన్నారు.

రేడియో

మార్చి 12 బుధవారం

విజయవాడ

ఉ॥ 7 తెలుగున వా॥ 7-15 మద్రాసు (బి) వరకు 8 అంగ్లమున వా॥.

మ॥ 12-30 మాధ్యమిక పాఠశాలల విద్యార్థుల కార్యక్రమం: గోదావరి రేలా (ప్రసంగం) పాఠశాల దినపత్రిక 1 మద్రాసు (బి) వరకు 1-30 మద్రాసు (ఎ) వరకు 1.40 హిందీలో వా॥ 1.50 తెలుగున వా॥ 2 మద్రాసు (బి) వరకు 2-15 ఉన్నత పాఠశాలల విద్యార్థులకు ఇనుము ఉత్తమమైన అయస్కాంతలోహము (ప్రసంగం) హిందీపాఠము 4 ప్రాథమిక పాఠశాలల విద్యార్థులకు దక్షిణ భారతములో పిచ్చుకపిట్ట పట్టివాసర్ (ప్రసంగము) ఆదునుకు దొరకని వస్తువు (నాటిక).

సా॥ 5 30 రామవరపు సుబ్బారావు: వీణ 5.50 ఎన్ పురుషోత్తమాచారి (గాత్రం) 6-10 సాంఘిక ప్రకటనలు వాతావరణం 6-20 విజయవాడ రేడియో ఆర్కెస్ట్రా 6.30 గ్రామస్థుల కార్యక్రమం జయాంధ్రజనపదీ (పాట) విశేషాలు, కట్టుల గంగరా ఓగంగ (గేయం) మత్స్య పరిశ్రమ (ప్రసంగం) ధరలు వాతావరణము 7 తెలుగున వా॥ 7-15 గ్రామస్థుల కార్యక్రమము తుంబుర నారదుల పోటీ కళాపూర్ణోదయం (పురాణం) 7.30 సంగీత కచేరి 7.45 మద్రాసు (బి) వరకు 8 రామవరపు సుబ్బారావు: వీణ 8-30 యస్. పురుషోత్తమాచారి (గాత్రం) 9 అంగ్లమున వా॥ 9-15 గ్రామఫోను రికార్డులు (రికార్డులు).

మద్రాసు (ఎ)

ఉ॥ 7 ప్రాగతము 7-15 తమిళమున వా॥ 7.30 ఆర్. కృష్ణవేణి రాధాకృష్ణన్ (వీణ) 8 అంగ్లమున వా॥.

మ॥ 12 30 మాధ్యమిక పాఠశాలల విద్యార్థులకు 1 మహిళామండలి 1.30 A తమంజరి (రికార్డులు) హిందీలో వా॥ 1-50 ఫర్మ్ సంగీతం (రికార్డులు) 2 తమిళమున వా॥ 2-10 మద్రాసు (బి) వరకు 2-15 ఉన్నత పాఠశాలల విద్యార్థులకు (తమిళం) 4 ప్రాథమిక పాఠశాలవిద్యార్థులకు (తమిళం) 4.30 పాశ్చాత్య సంగీతం (రికార్డులు).

సా॥ 5-30 గికార్ పాటక్‌దాసన్ 6 అంగ్లమున వా॥ 6-10 సాంఘిక ప్రకటనలు వాతావరణం, వాణిజ్య వా॥ (ఆంగ్లం) 6-20 రాజ్యలక్ష్మి సంతానం (గాత్రం) 7 తిరెగానం (రికార్డులు) 7-15 తమిళమున వా॥ 7.30 జంత్ర సమ్మేళనము 7-45 మాహాజనుస్మేత్రం (ప్రసంగతమిళం) 8 వీరా చరిత్ర కీర్తనలు 8-15 డి. జి. జయరామన్ 9 అంగ్లమున వా॥ 9-15 'రేడియో' వారిత్రమ (అంగ్ర ప్రసంగం) 9-30 మద్రాసు (బి) వరకు.

మద్రాసు (బి)

ఉ॥ 7 తెలుగున వా॥ 7-15 వస్తూను మద్రాస్మాజ్యశ్రీ 7-30 మద్రాసు (ఎ) వరకు.

మ॥ 12 కార్మికుల కార్యక్రమం 12-30 మాధ్యమిక పాఠశాలల విద్యార్థులకు గోదావరి రెల్లా (ప్రసంగం) మాందుకాగ్రత్త (ప్రసంగం) పాఠశాల దినపత్రిక 1 గీతమాలిక (రికార్డులు) 1-30 అంగ్లమున వా॥ 1.4 పిల్లల సంగీతము 1-50 తెలుగున వా॥ 2 గోటువాద్యము (విలయ విద్యాంసులు) 2-15 ఉన్నత పాఠశాలల విద్యార్థులకు ఇనుము ఉత్తమమైన అయస్కాంతము (ప్రసంగం) హిందీపాఠము 4 ప్రాథమిక పాఠశాలల విద్యార్థులకు: దక్షిణ భారతములో పిచ్చుత్పత్తి పట్టివాసర్ (ప్రసంగము) ఆదునుకు దొరుకని వస్తువు (నాటిక) సంగీత పాఠము 4-30 మద్రాసు (ఎ) వరకు.

సా॥ 5-30 మద్రాసు (ఎ) వరకు 6-20 సాయంసంగీతం (రికార్డులు) మన్నార్‌గుడి 3. సావిత్రి గోటువాద్యం ఎమ్. యు ఎ. పి. కర్ణాటక్ ఆర్కెస్ట్రా 6.30 గ్రామస్థుల కార్యక్రమం జయ ఆంధ్రజనపదీ (పాట) విశేషాలు, కట్టుల గంగరావోగంగ (గేయం) మత్స్య పరిశ్రమ (ప్రసంగం) వరలు వాతావరణం 7 తెలుగున వాతావరణం 7-15 గ్రామస్థుల కార్యక్రమం తుంబుర నారదుల పోటీ (కళా పూర్ణోదయం-పురాణం) 7.30 మద్రాసు (ఎ) వరకు 7.45 రాష్ట్ర పరిపాలన విషయాలు (ప్రసంగం) 8 గారిపేరలు (నాటిక) 9 మద్రాసు (ఎ) వరకు 9 30 టి ఆర్. వి. రామమణి ట్రారిటెట్ 10 శాస్త్రీయ సంగీతం (రికార్డులు).

హైద్రాబాద్

ఉ॥ 7 తెలుగున వా॥ 7-15 వి సుందరమ్మ (గాత్రం) 7 50 హరీ, బెంగాలీదాడు 8 అంగ్లమున వా॥ 8 15 ఉదయ: మజీక్‌రావు 8-30 భజన్, తుమ్రీ, బెంగాలీదాడు 9 ఉర్దూలో వా॥.

మ॥ 12-30 మంగళగాన 12.50 మహారాష్ట్రమున వా॥ 1 హోరీఅయిరే (రికార్డులు) 1-10 కదంబం (రికార్డులు) 1-30 అంగ్లమున వా॥ 1-40 గీతమంజరి (రికార్డులు) 1-50 తెలుగున వా॥.

సా॥ 5.30 ఆనందిస్తో-పిల్లల కార్యక్రమము 6 అంగ్లమున వా॥ 6 10 నాటక ప్రకటనలు 6.20 ఉదయ: మజీక్‌రావు 6.30 తుమ్రీ బెంగాలీదాడు 6.45 గ్రామసీమ పల్లియిని దేవ వీణ (రికార్డు) 7 తెలుగున వా॥ 7-15 గ్రామసీమ క్రీం కార్యక్రమము ప్రణయమహిమ (రికార్డులలో కూర్చినకథ గీతావళి: ఎన్. జానకి ఎన్ వీమలాదేవి 7.45 కన్నడమున వా॥ 8 ఉర్దూలో వా॥ 8-15 భారత నిర్మాతల చరిత్ర (ఆంగ్ల ప్రసంగం) 8.30 సాహితీదర్పణే వక్తృతి విలాసః మాధురావిశేషు (సంస్కృత ప్రసంగం) 8-45 పి. సుందరమ్మ (గాత్రం) 9 ఆంగ్లమున వా॥ 9-15 హిందీలో వా॥ 9.30 జీవన్ దాస్ (హిందీ నాటిక) 10 బ్యాల్‌పోర్: బెంగాలీదాడు.

మొన్న 7-వ తేదీనాడు మద్రాసులో జరిగిన అందాలపోటీలో ఒకటి, రెండు తరగతులయందు గెలుపొందిన నలుగురు అందాల రాణులు— శ్రీమతి టంగుటూరి సూర్యకుమారి, కుమారి హేమమాలిని, కుమారి లలితారుద్ర, కుమారి లీలాభగవంత్ రాజ్.

పూనావద్ద పెన్సిలిన్ ఫ్యాక్టరీకి గాడ్గిల్ శంకుస్థాపనోత్సవం

ప్రపంచ ఆరోగ్యసంస్థ తోడ్పాటుతో నిర్మాణం

పూనా, మార్చి 10: "మానవులను పీడిస్తున్న రోగాలను అదుపులో ఉంచడానికేమి, వాటిని నివారించడానికేమి, పెన్సిలిన్‌ను కనుగొనడంతో ఆ ఔషధచరిత్రలో నూతన శకం ప్రారంభమైంది. ఈ శకాన్ని భారతదేశం పెన్సిలిన్ ఫ్యాక్టరీని నిర్మించడానికి పూనుకోవడంతో పరిపుష్టం చేస్తున్నది" అని కేంద్రకృషుల మంత్రి శ్రీ ఎన్. వి. గాడ్గిల్ నేడు పెన్సిలిన్ కర్మాగార నిర్మాణానికి శంకుస్థాపన చేస్తూ అన్నారు.

ఈ ఫ్యాక్టరీ నిర్మాణంలో భారత ప్రభుత్వం ప్రపంచ ఆరోగ్య వ్యవస్థ సమితి శిశురక్షణ వ్యవస్థలతో కలిసి పనిచేస్తున్నది. ఈ పనివల్ల దేశంలో ప్రజారోగ్యం బాగుపడుతుందని గట్టిగా చెప్పగల్గుతున్నాను. అందువల్ల ఈ విషయంలో మనకు తోడ్పడుతున్న ఈ రెండు ప్రపంచ వ్యవస్థలకు కృతజ్ఞతాభి వందనాలు సమర్పిస్తున్నాను. అని గూడా ఆయన అన్నారు.

భారతదేశంలో 100 కి 90 పాళ్లరోగాలను నాలుగు ఔషధాలతో వయం చేయవచ్చునని వైద్య ప్రముఖులు భావిస్తున్నారు. అట్టి ఔషధాలలో ఈ పెన్సిలిన్ గూడా ఒకటి. అందువల్ల ఇప్పుడు ఆ పెన్సిలిన్ 5 ఉత్పత్తికి ఒక కర్మాగారాన్ని పై రెండు వ్యవస్థల సహాయంతో నిర్మిస్తున్నాం అంటే ఔచిత్యాన్ని దురిగి నిర్మిస్తున్నామనే చెప్పవలసివుంది. అదీకాక, ఈ పెన్సిలిన్ ఫ్యాక్టరిని నిర్మించడంవల్ల, మనకు ఏటా ఇందు నిమిత్తం ఖర్చు అయ్యే 25 లక్షల రూపాయల విదేశీ మారకద్రవ్యంకలిసివస్తుంది. పై భారతదేశంలోని వైద్యులకు ఈ కర్మాగారం కార్యరంగంగా గూడా పనికివస్తుంది. ఇంకో విషయం ఏమిటంటే, ప్రపంచ ఆరోగ్యవ్యవస్థవారేమి, అంతర్జాతీయ శిశురక్షణవ్యవస్థవారేమి, ఈ పెన్సిలిన్ ఉత్పత్తిలో భారతప్రభుత్వం ఉదాత్తమైన మార్గాన్ని అనుసరిస్తూ, సాంకేతిక విషయాలలో అందరికి తెరిపీగు లభించేలాగున చూడాలని కోరారు. భారత ప్రభుత్వం ఈ సూచనను అంగీకరించడంతో ఈ పెన్సిలిన్ ఫ్యాక్టరీ అంతర్జాతీయ శిక్షణ కేంద్రంగా గూడా పనిచేసే పావకౌశం కల్గుతున్నది. ఆసియాలో అన్ని ప్రాంతాలవారికి ఇక్కడ తగిన శిక్షణ ఇచ్చే ఏర్పాట్లు జరుగుతాయి.

ఈ ఫ్యాక్టరీ నిర్మాణానికి అయ్యే ఖర్చులో 1 కోటి 25 లక్షల రూపాయలు భారతప్రభుత్వమూ, 42 లక్షల 50 వేల రూపాయలు ప్రపంచ ఆరోగ్యవ్యవస్థవారు, 17 లక్షల 50 వేల రూపాయలు అంతర్జాతీయ శిశు రక్షణ వ్యవస్థవారు భరిస్తారు. ఈ కర్మాగారంలో పని అంతా డా॥ మేక్ ఫర్సన్ అధ్వర్యంలో జరుగుతాయి. 1953 జనవరినాటికి ఈ ఫ్యాక్టరీ నిర్మాణం పూర్తి అవుతుంది. ఆ సంవత్సరం డిసెంబరులో పెన్ ఉత్పత్తి ప్రారంభం అయి, రెండు మూడు ఏండ్లలో సెలకు 4 లక్షల మేఘ మూసాల పెన్సిలిన్ ఇచ్చుటకు తయారవుతుంది. ఉత్పత్తి ఖర్చులు ఎట్లా వుంటాయో చూసుకొని, అవి గనుక సరసంగా వుంటే ఇంకా ఇట్టి ఫ్యాక్టరీలు దేశంలో మరికొన్ని నిర్మించబడతాయి.

ప్రస్తుతం ఈ ఫ్యాక్టరీ పూనాకు దగ్గరగా పింప్రి అనేచోట కట్టబడుతున్నది. ప్రపంచ ఆరోగ్యవ్యవస్థ తరపున డా॥ మణి, శిశురక్షణ వ్యవస్థ తరపున జే విస్ లు ఈ శంకుస్థాపన మహోత్సవానికి హాజరైనారు. తన ఉపన్యాసాన్ని ముగిస్తూ కేంద్ర కృషుల మంత్రి శ్రీ ఎన్. వి. గాడ్గిల్ ఈ రెండు సంస్థలకు భారత ప్రభుత్వం తరపున, భారతి ప్రజల తరపున ధన్యవాదాలు తమ కర్పించారు, ఈ రెండు సంస్థలూ దేశంలో ఒక డి. డి. టి. ఫ్యాక్టరీ నిర్మాణానికి గూడా తోడుపడుతున్నాయని, శిశు రక్షణ వ్యవస్థవారు ప్రత్యేకంగా కలకత్తా శిశుపోషణ శిక్షణశిబిర స్థాపనకు సహాయం చేయడానికి అంగీకరించారని వెల్లడిచేశారు.

1955 నుంచి ఫ్యాక్టరీలో పని ప్రారంభం

పూనా, మార్చి 10: కేంద్రప్రభుత్వ మంత్రి శ్రీ ఎన్. వి. గాడ్గిల్ నేడు యిక్కడ భారత దేశంలో స్థాపించబడుతున్న మొదటి పెన్సిలిన్ ఫ్యాక్టరీకి శంకుస్థాపన చేశారు. ఈ ఫ్యాక్టరిని భారత ప్రభుత్వం వారు ప్రపంచ ఆరోగ్యసంస్థ సమితి అంతర్జాతీయ శాఖనిధుల వారితో కలిసి నిర్మిస్తున్నారు. ఈ నిర్మాణానికి 185 లక్షల రూపాయలు ఖర్చవుతాయి. 1955 సం. డిసెంబరులో ఈపాక్టరీలో పూర్తిగా పని సాగుతూ వుంటుంది.

రోగాలను, అనారోగ్యాన్ని నిర్మూలించడానికి జరుగుతున్న కృషిలో మరొక ఘట్టం ఈ ఫ్యాక్టరీ స్థాపనవల్ల ప్రారంభి మవుతున్నదని చెప్పుతూ మంత్రి గాడ్గిల్ ఇలా అన్నారు: ఈ ఫ్యాక్టరీ స్థాపనవల్ల 25 లక్షల రూపాయిల విదేశీమారక ద్రవ్యం భారతదేశానికి మిగులుతుంది. క్రిమిసంహారశాస్త్రంలో భారత దేశశాస్త్రజ్ఞులకు ఆసియా శాస్త్రజ్ఞులకు శిక్షణ యివ్వడానికి ఈ ఫ్యాక్టరి ఉపయోగపడుతుంది. ఈ ఫ్యాక్టరీ నిర్మాణానికి ప్రపంచ ఆరోగ్యసంస్థతో ను, అంతర్జాతీయ శిశునిధితోనుఒప్పందం చేసుకున్నాను. ఈ ఒప్పందాన్ని అనుసరించి భారత దేశం 125 లక్షల రూపాయల పెట్టుబడి ఖర్చు భరిస్తుంది. అంతర్జాతీయ శాఖనిధి 42 ½ లక్షల రూపాయలయంత్రాలను సప్లయి చేస్తుంది.

ప్రపంచఆరోగ్యసంస్థ సాంకేతిక సహాయం చేస్తుంది. రెండు మూడేండ్లలో మనకు కావలసిన పెన్సిలిన్‌లో విస్తారభాగము ఈ ఫ్యాక్టరీలో వుత్పత్తి అవుతుంది. ఈ పెన్సిలిన్‌ను లాభాలు లేకుండా అమ్ముతాయి, ఈ రెండు సంస్థలతో కలిసి డి. డి. టి. ఉత్పత్తి చేసేపథకం గూడా ప్రభుత్వ ఆలోచనలో వున్నది."

ఈ ఫ్యాక్టరీ స్థాపనంలో భారతి ప్రభుత్వం ప్రదర్శించిన చొరవను ప్రపంచ ఆరోగ్యసంస్థ ప్రాంతీయ డైరెక్టర్ డాక్టరు ముణి ప్రశంసించారు.

1952-53 లో 7 కొత్త రైలుమార్గాలు

న్యూఢిల్లీ, మార్చి 8: 1952-53 అంతానికి దేశంలో 7 కొత్త రైలు మార్గాలు వెలుస్తాయి. ఇందులో ఆరింటి నిర్మాణం అప్పుడే ప్రారంభమై పని జరిగిపోతున్నది. ఏడవ రైలు మార్గం పని త్వరలోనే ప్రారంభమౌతుంది. ఇవిగాక 1954-55, 1955-56 లో మరి నాలుగు రైలు మార్గాలను నిర్మించాలని గూడా ఆలోచనలు జరుగుతున్నాయి.

కేంద్ర రవాణా రైల్వేబోర్డువారు నేడు శ్రీ గోపాలస్వామి అయ్యంగారి అధ్యక్షతను సమావేశమై ఈనిర్ణయాలు చేసారు. ఇదీకాక, యుద్ధకాలంలో విరమించిన 10 రైలు దారులను గూడా తిరిగి ప్రారంభించడానికి ఈ బోర్డువారు నిర్ణయించారు.

1952-53 లో నిర్మించే రైలు మార్గాలు ఇవి: (11 కొండ్లా-దీసా రైల్వే (2 కోట్ల 40 లక్షలు) (2) పిపిజ్-నాడియూడ్ రైల్వే (6 లక్షలు) (3) మూనార్-రాబర్ట్సన్ (2 కోట్ల 2 లక్షలు) (4) కొండ్లా-గాంధీధామ్-ఆదీపూర్ రైల్వే (77 లక్షలు) (5) మురళీగంజ్-మాధేపుర రైల్వే (77 లక్షలు) (6) కొట్కోలా రైల్వే (34 లక్షలు) (7) క్విలాన్ ఎర్నాకులం రైల్వే (6 కోట్ల 78 లక్షలు) ఈ చివరి రైలుమార్గం నిర్మాణానికి 1952-53 బడ్జెట్టులో ఒకలక్ష రూపాయలు మంజూరుగూడా చేసారు.

1954-55; 1955-56 లలో నిర్మించబడే రైలుమార్గాలు (1) చాంపరాజనగరం-సత్యమంగళం-కోయంబత్తూరు రైల్వే (5 కోట్ల 30 లక్షలు) (2) రాణీవారా-భిల్ డారీ రైల్వే (1 కోటి 8 లక్షలు) (3) గార్ గాడా-పతాటు రైల్వే (1 కోటి 21 లక్షలు) చంపా (బాంచి రైల్వే (38 లక్షలు.)

1952-53, 1953-54 లలో భాగు చేయడానికి నిశ్చయింపబడిన రైలు మార్గాలు. (1) వానర్-ఖురాణా రైల్వే (28 లక్షలు) (2) బిగ్రోతా-తోగేంద్రనగర్ రైల్వే (54 లక్షలు) (3) బిజ్నోర్-చాందీపూర్ రైల్వే (10 లక్షలు) (4) మధురా-చోడివాయకనూర్ రైల్వే (36 లక్షలు) (5) కిరణ్ పూర్-నీలాంబర్ రైల్వే (51 లక్షలు) (6) సుణావ్-మాధవగంజ్ రైల్వే (34 లక్షలు) (7) బొబ్బిలి-పాలూర్ రైల్వే (9 లక్షలు) (8) ఉత్తరా-కుల్టాక్ పూర్-సఫారాబాద్ రైల్వే (99 లక్షలు) (9) ధగాల్ పూర్-మంద్ర పర్వతం (24 లక్షలు) (10) కోటర్-గోహన-పానిపట్ రైల్వే (44 లక్షలు.)

కరువు భత్యాన్ని జీతంతో కలిపివేయాలి

ఎం. ఎస్. ఎం. ఉద్యోగుల సభలో ఎస్. గురుస్వామి గారి ప్రసంగం

జాలర్పేట, మార్చి 9: పోయిన జూన్‌లో నే కరువు బత్తేన్ని పెంచుతామని వాగ్దానం చేసివుండికూడా భారతి ప్రభుత్వం యిప్పటికీ కరువు బత్తేన్ని పెంచకపోవడమూ, మిగిలిన యాజమానులు తిమిరద్ద పనిచేసేవారికి నికరవేతనాలతో కరువు బత్తేలుకూడా చేర్చివేయాలని శాసనరిత్యా నిర్బంధించికూడా భారతి ప్రభుత్వం తన క్రింద పనిచేసేవారి విషయంలో అట్టి పద్ధతిని అవలంబించక పోవటాన్ని నిరసిస్తూ ఎస్. గురుస్వామి గారు నేడిక్కడ జరిగిన ఎం. ఎస్. ఎం. రైల్వే మెన్స్ యూనియన్ 25 వ వార్షిక సమావేశంలో ప్రసంగించారు.

రైల్వేలలో పారిశ్రామిక సంబంధాలు బాగుపడాలంటే సంయుక్త సమాలోచనలు జరపటం, పుమ్మిడి నిర్ణయాలకు ప్రతి ఒక్కరినీ బద్ధులు చేయటం అవసరమని అన్నారు. రైల్వే పనివారల కోర్కెలపట్ల ప్రభుత్వం ప్రదర్శిస్తున్న వైఖరిని విమర్శిస్తూ, లోగడ పొందిన అనుభవాలను పురస్కరించుకొని, ప్రస్తుతం అవసరాలను గుర్తించి, యికముందు జరుగవలసిన కార్యక్రమాన్ని యూనియన్ సభ్యులు రూపిక్కడ నిర్ణయిస్తారని అన్నారు. రైల్వే శాఖమంత్రి కార్యాలయంవారు ఆమోదించిన రాజీసంఘాల స్థాపన సూత్రం, సంతృప్తికరమైన ఫలితాలను యివ్వలేదనీ గడచిన 68 నెలలలోను సెంట్రల్ పే కమిషన్‌వారి వేతన ప్రమాణాలు సరిగా పనిచేయవంగుల వేతన ప్రమాణాలను సరిక్రొత్తగా నిర్ణయించేందుకు ప్రయత్నాలు జరుగవలసివున్నదని గురుస్వామి అన్నారు.

రైల్వేల పునర్వ్యవస్థీకరణ విషయమై ప్రస్తావిస్తూ యిందువల్ల పనివారికి ఎట్టి మేలూ చేకూరక పోగా వారి ట్రేడ్ యూనియన్ వుద్యమం దెబ్బతినటం మాత్రం జరిగిందని చెప్పి, దక్షిణ భారతంలోని రైల్వే పనివారల కందరికీ కలసి ఒక రైల్వే మెన్స్ యూనియన్ ఏర్పడవలసిన తరుణం ఆసన్నమైనదన్నారు. నిజమైన ట్రేడ్ యూనియన్ అభివృద్ధి పొందడానికి వీలులేనివిధంగా దేశంలో రాజకీయాలు పెనవేసుకొంటున్నాయనీ, ట్రేడ్ యూనియన్ పోయకత్వంపై సదా సవాళ్లు వేస్తూవుండటం మూలాన ఆ వుద్యమంలో నిజమైన విశ్వాసం వున్నవారెవ్వరూ దానిలోకి రాసాహసించలేక పోతున్నారనీ గురుస్వామి గారు విమర్శించారు. ఈ దేశంలో కల్లా ఎక్కువ ప్రయోజనకరమైన పరిపాకంవున్న ఎం. ఎస్. ఎం. రైల్వే మెన్స్ యూనియన్ ప్రస్తుత పరిస్థితులలో ప్రముఖ పాత్ర నిర్వహించవలసి వున్నదని హెచ్చరించారు.

14-న సూనెగిరంజల కమిటీ సమావేశం

న్యూఢిల్లీ, మార్చి 9: భారతీయ కేంద్ర తైలధాన్యాల కమిటీ న్యూఢిల్లీలో మార్చి 14వ తేదీ మొదలుకొని 18 వ తేదీదాకా సమావేశం అవుతుంది. ఈ సమావేశంలో ఈ క్రింది విషయాలు చర్చకువస్తాయి:—

సూనెగింజలమీద సూనెలమీద ఎగుమతి సుంకాలు తగ్గింపు; పాకిస్థాన్ నుంచి పత్తిగింజల పిండి దిగుమతిమీద నిషేధం.

కేంద్ర తైలధాన్యాల పరిశోధన సంస్థను ఏర్పాటు చేయటం.

తైలధాన్యాల ఉత్పత్తికి సంబంధించిన లెక్కలను సేకరించడానికి అవలంబించ వలసిన పద్ధతులు.

టోకియో, మార్చి 8: జపానుయుద్ధభాగంలో నిన్న భూమి కంపించడం వల్ల 2 మరణించారు. 10 మంది గాయపడ్డారు. 94 యిండ్లు దెబ్బతిన్నవి. నాలుగైదు రోజుల క్రిందట జపానులో గొప్ప భూకంపంవల్ల 300మంది మరణించారని, చాల ఆస్తి నష్టమయిందనీ పాఠకులకు తెలిసేవున్నది.

యు. డి. యఫ్. కనీస కార్యక్రమం

సబ్‌కమిటీ సవరణలు

మదరాసు, మార్చి 9: యునైటెడ్ డెమొక్రాటిక్ ఫ్రంట్ ఉప సంఘం వారు నిన్న మధ్యాహ్నం శ్రీ టి. ప్రకాశం పంతులుగారి అధ్యక్షతను ఆయనయింట్లో సమావేశమై ఫ్రంట్ కనీస కార్యక్రమానికి 11 సవరణలను ఆమోదించారు.

శ్రీ యం. రాజేశ్వరరావు (కొవ్వూరు) ననుకబడియున్న వర్గాలకు చెందిన షెడ్యూలు తరగతులు జాతులవారికి ఆర్థిక పరస్థితులు దక్కబడి నిరుద్యోగ సమస్య దక్కబడే వరకు విద్యా సంస్థలలో సౌకర్యాలు ఎక్కువయ్యే వరకు జనాభా సంఖ్య ప్రకారం ఉద్యోగాలలో తగిన ప్రాతినిధ్యమున్నూ విద్యా సౌకర్యాలున్నూ యివ్వటానికి అవకాశం ఉండేలాగున కుల నిష్పత్తి ఉత్తరవు అమలులో నుండుట అవసరమని ప్రతిపాదించిన సవరణ ఏకగ్రీవంగా ఆమోదింపబడింది.

పార్టీ నియమావళి తయారు చేయటానికి సభ్య కమిటీవారు శ్రీ పి. రామమూర్తి, శ్రీ టి. విశ్వనాథం, శ్రీ ఆర్. నాగరాజన్, శ్రీ యన్. స్వయం ప్రకాశం గార్లు గల నలుగురి ఉప సంఘాన్ని నియమించారు.

పార్టీ అంగ నిర్మాణానికి సంబంధించిన నివేదికను సవరింపబడ్డ కనీస కార్యక్రమము పార్టీ అంగీకారము నిమిత్తం మార్చి 27 వ తేదీని సర్వసభ్య సమావేశంలో చర్చకు రాగలవు.

ఉపసంఘంవారు ఈ క్రింది మరికొన్ని సవరణలను సయితం ఆమోదించారు.

అధికాహారోత్పత్తి లక్ష్యముగా నుంచుకొని నీటిపారుదల సౌకర్యాలు లేని ప్రాంతాలందు మైనరు, మేజరు యిరిగేషను పనులేగాకుండా వర్షజలాల ప్రాజెక్టులనుకూడా నిర్వహించాలని, గ్రామాలలో పశువుల మేతకు గ్రామసంచసతులు ఏర్పాటు చేయాలని పెద్ద పరిశ్రమలు కుటీర పరిశ్రమలు సహా అభివృద్ధి పరచటానికి విదేశీయ పరిశ్రమలవల్లగాని గుత్తాధిపత్యాలవల్లగాని దేశీయ పరిశ్రమలకు భంగంకలుగకుండా రక్షించుటకు కృషి జరగాలని శ్రీ కాళ్వెటినగరం రాజాగారు ప్రతిపాదించిన సవరణలు ఆమోదింపబడ్డాయి.

ఆహార పరిస్థితి అభివృద్ధి అయ్యేవరకు పొగా